సాక్షి 24|7

గుంటూరు

గురువారం 24-8-2017

మధ్యాహ్న భోజనంలోకి వారంలో మూడు రోజులు గుడ్డు..విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేస్తున్నాం.. గుడ్డు తిని వెరీ గుడ్డుగా చదువుకోవాలి. ఇదీ ప్రభుత్వ ఆర్భాటం..ఈ మాటలు వినడానికి చాలా పౌష్టికంగా ఉన్నాయి. కానీ పాఠశాలలకు వెళ్లి పిల్లల పళ్లెంలో చూస్తే గుడ్డు ఎక్కడబ్బా అని వెతుక్కోవాల్సిన పరిస్థితి. అవును అవి గోలికాయ సైజేగా ఉంది. మరి కొందరి ప్లేట్లలో అవీ లేవే..అదా మీ డౌటు..ఉడికిస్తే మురిగినవి కొన్ని ..ఉడక్కముందే పాడైనవి కొన్ని..మరి పిల్లల సంగతేంటి..గాడిద గుడ్డు ఇంకెక్కడ నుంచి తెచ్చి పెట్టాలి..వచ్చేదే ఇవి..ఇచ్చేదే ఇవి..ఇదీ ఏజెన్సీ నిర్వాహకుల నిట్టూర్పు.

6,735
కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు

6.91 లక్షలు
రెండు జిల్లాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేస్తున్న పిల్లలు

45 గ్రాములు : పిల్లలకు ఇవ్వాల్సిన గుడ్డు బరువు

25 గ్రాములు : ప్రస్తుతం పాఠశాలల్లో ఇస్తున్న గుడ్డు బరువు

70 క్యాలరీలు : **45** గ్రాముల గుడ్డులో 70 క్యాలరీల పోషకాలు

50 క్యాలరీలు : **25** నుంచి **35** గ్రాముల గుడ్డులో **50** క్యాలరీల పోషకాలు కూడా అందని పరిస్థితి

సాక్షి విజిట్



గాడిద గుడ్డు

బాపట్ల మున్సిపల్ పాఠశాల్లో భోజనం చేస్తున్న విద్యార్థులు
(ఇన్‌సెట్‌లో) సత్తెనపల్లి పాఠశాల్లో గుడ్డు నుంచి వస్తున్న పురుగులు

3లో



ఈ ఫొటోలోని విద్యార్థిని పేరుపోగు ఏసమ్మ. గుంటూరు జిల్లా వినుకొండలో ఎనిమిదో తరగతి చదువుతోంది. ఆ బాలికకు బుధవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం కింద ఇచ్చిన ఉడికించిన గుడ్డు పైన పెచ్చులు ఊడిరాలేదు. బలవంతంగా పెచ్చులు తీయగా, లోపల సగం గుడ్డు మాత్రమే ఉంది. గతంలో పెద్ద గుడ్డు ఇచ్చేవారని, ప్రస్తుతం చిన్నవి ఇస్తున్నారని ఏసమ్మ తెలిపింది. గుడ్లు ఉడికించిన తర్వాత వాసన వస్తున్నాయని చెప్పింది.



చిక్కుల వలలో చేపపిల్లలు



- తెనాలి చేపపిల్లల తయారీ కేంద్రాలకు గడ్డుకాలం
- తగ్గిపోతున్న చేపపిల్లల పెంపకం

18లో

ఆటకట్టు ?



- జిల్లాలోని అనేక ప్రాంతాల్లో జోరుగా సాగుతున్న మట్కా ఆట
- నర్సరావుపేట, వినుకొండ, మాచర్ల ప్రాంతాల్లో మట్కా వ్యాపారులు
- సీరియస్‌గా దృష్టి సారించిన రూరల్ ఎస్పీ వెంకటప్పల నాయుడు
- పొన్నూరు, నర్సరావుపేటలో మట్కా ఏజెంట్లపై కేసుల నమోదు
- మట్కా నిర్వాహకులను జిల్లా బహిష్కరణ చేసే యోచనలో ఎస్పీ..!

2లో

ఉత్తిపోతల పథకాలు 8లో

గృహ నిర్మాణాల్లో పది శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఖాజావలి



గుంటూరు వెస్ట్: ముస్లింలకు ప్రభుత్వం నిర్మించే గృహాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి డిమాండ్ చేశారు. సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఖాజావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత పాటించడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పిన వారికే కేటాయిస్తున్నారని చెప్పారు. అనంతరం కలెక్టరేట్‌కు వెళ్లి వినతి పత్రం సమర్పించారు. ధర్నాలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎం.బాషా, జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ వై.షేక్, జిల్లా కార్యదర్శి షేక్ ముస్తఫా, నగర అధ్యక్షుడు బాజి షహీద్, షేక్ సిద్ధిఖీ పాల్గొన్నారు.

ఆటకట్టు ?

సాక్షి, గుంటూరు:

జిల్లాలో మట్కా మహమ్మారికి అనేక కుటుంబాలు బలవుతున్నాయి. ఒక్క రూపాయి పందెం కాస్తే రూ. 70 గెలుచుకోవచ్చంటూ కాయ కష్టం చేసే కూలీలు, ఆటో డ్రైవర్లు, గుమ్మస్తాలను ఆశల పల్లకి ఎక్కించి వారి జేబులు గుల్ల చేస్తున్నారు. మట్కా ఆటలో ఉన్నదంతా పోగొట్టుకుని అప్పులపాలై అనేక కుటుంబాలు రోడ్డున పడిన సంఘటనలు ఉన్నాయి. అప్పుల భారం మీద పడి బలవన్మరణాలకు పాల్పడిన ఘటనలూ కలవరపెడుతున్నాయి. రాయలసీమ జిల్లాలైన అనంతపురం, కర్నూలు వంటి ప్రాంతాల్లోని కొందరు మట్కా నిర్వాహకులు గుంటూరు జిల్లా వ్యాప్తంగా బుక్కర్లు, ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని మట్కా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. జిల్లాలోని పొన్నూరు, నరసరావుపేట, సత్తెనపల్లి, వినుకొండ, మాచర్ల వంటి ప్రాంతాల్లో మట్కా ప్రభావం అధికంగా ఉంది. నరసరావుపేట, మాచర్ల, వినుకొండ ప్రాంతాల్లో కొందరు బుక్కర్లు ఏజెంట్ల ద్వారా విచ్చలవిడిగా మట్కా నిర్వహిస్తున్నారు. వీరంతా అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు అనుచరులు కావడంతో పోలీసులు సైతం ఇప్పటి వరకు వీరి జోలికి వెళ్లకుండా ఊరుకున్నారు. మాచర్లలో అయితే అధికార పార్టీకి చెందిన నేతలు రెండు వర్గాలుగా విడిపోయి మట్కా విషయంలో బహిరంగంగా బాహాబాహీకి దిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. మాచర్ల, నరసరావపేట, వినుకొండ వంటి ప్రాంతాల్లో మట్కా దెబ్బకు అనేక కుటుంబాలు బలైన వ్యవహారంపై 'సాక్షి' వరుస కథనాలు ప్రచురించింది. జిల్లా రూరల్ ఎస్పీ సి.హెచ్.వెంకటప్పలనాయుడు మట్కా వ్యవహారంపై 'సాక్షి'లో ప్రచురితమైన కథనాలపై సీరియస్‌గా స్పందించారు. ఇప్పటికే జిల్లాలోని పోలీసు అధికారులందరికీ స్పష్టమైన ఆదేశాలు అందాయి. మట్కా నిర్వహించే వారి జాబితా సిద్ధం చేసి పూర్తి సమాచారాన్ని అందించాలని ఎస్పీ ఆదేశించినట్లు సమాచారం.

బహిష్కరణ వేటు?

మట్కా మహమ్మారి వల్ల బలైన కుటుంబాల దీన స్థితిని తెలుసుకున్న రూరల్ ఎస్పీ వెంకటప్పల నాయుడు జిల్లాలో మట్కా నిర్వహిస్తున్న ముఖ్య బుక్కర్ల సమాచారాన్ని సేకరించే పనిలో పడ్డట్లు తెలిసింది. ముఖ్యంగా జిల్లాలో వినుకొండ, నరసరావుపేట, మాచర్ల ప్రాంతాల్లో బుక్కర్లుగా చలమణి అవుతూ మట్కా నిర్వహిస్తున్న వారి జాబితాను ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. వీరిని జిల్లా నుంచి తరిమి కొట్టాలని ఎస్పీ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కలెక్టర్ అనుమతితో బుక్కర్లపై జిల్లా బహిష్కరణ వేటు వేసేందుకు ఎస్పీ సమాయత్తమవుతున్నట్లు సమాచారం.

చర్యలు తీసుకుంటారా..? మమ అనిపిస్తారా ?

ఎస్పీ ఆదేశాలతో జిల్లాలోని పొన్నూరు, వినుకొండ, నరసరావుపేట వంటి ప్రాంతాల్లో పోలీసులు మట్కా ఆడుతున్నవారితోపాటు ఏజెంట్లపై కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటున్నారు. జిల్లాలో మట్కా నిర్వహించే వారిపై పూర్తి స్థాయి నిఘా ఉంచిన ఎస్పీ జిల్లా వ్యాప్తంగా ఏజెంట్లు, బుక్కర్ల జాబితాను తయారు చేస్తున్నట్లు తెలిసింది. రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు బుక్కర్ల ఫోన్ నంబర్లను ట్రాక్ చేయడంతోపాటు వారికి ఎవరెవరి నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయి, వారి బ్యాంక్ అకౌంట్‌లలో ఎక్కడి నుంచి డబ్బులు జమ అవుతున్నాయనే సమాచారాన్ని సైతం సేకరిస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో మట్కా ఆటలో డబ్బులు పోగొట్టుకుని రోడ్డుపాలైన కుటుంబాలను గుర్తించి వారిని గుంటూరు ఎస్పీ కార్యాలయానికి పిలిచి అవగాహన కల్పించాలని నిర్ణయించినట్లు సమాచారం.

గాడిద గుడ్డు..!

- పాఠశాలలకు గుడ్ల సరఫరా అస్తవ్యస్తం
- మధ్యాహ్న భోజనంలో గోళీ సైజు గుడ్లు
- ఉడికిస్తే నల్లగా మారుతున్న వైనం
- పాడైన గుడ్లను తీసుకునేందుకు ఇష్టపడని విద్యార్థులు
- కాంట్రాక్టర్ లాభం కోసమే ప్రభుత్వం అప్పగింత
- రాజధాని జిల్లాల బడుల్లో అవస్థలు



పాఠశాలలకు సరఫరా అవుతున్న మురిగిన, పగిలిన గుడ్లు

సాక్షి, అమరావతి బ్యూరో: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందడం లేదు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో వారానికి మూడు రోజులు కోడి గుడ్లు ఇవ్వాలన్న ఆశయం మంచిదైనా ఆచరణలో అపహాస్యం పాలవుతోంది. గోళీల సైజులో ఉండే కోడిగుడ్లను పెడుతున్నారు. అవీ నాణ్యత లేనివి కావడంతో కొన్ని ఉడక్కముందే దెబ్బతింటే.. మరి కొన్ని ఉడికి నల్లగా మారి దుర్వాసన వస్తున్నాయి. పాడైన గుడ్లు తినడానికి విద్యార్థులు ఇష్టపడటం లేదు. గోళీ సైజు గుడ్లతో విద్యార్థులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం ఏ విధంగా అందుతుందని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. వంట ఏజెన్సీల నుంచి గుడ్లు కొనుగోలు తొలగించి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడంపై భారీగానే చేతులు మారాయన్న ఆరోపణలున్నాయి. ధనార్జనే ధ్యేయంగా కాంట్రాక్టర్లు నాణ్యత లేని నాసిరకం గుడ్లను పంపిణీ చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా..

కృష్ణా, గుంటూరు జిల్లాల వ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మొత్తం 6,735 ఉన్నాయి. ఈ పాఠశాలల పరిధిలో దాదాపు 6.91 లక్షల పైబడి విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. ప్రైవేటు ఏజెన్సీలు పాఠశాలలకు పంపిణీ చేసే గుడ్లు చూసిన వారు ఎవరైనా ముక్కున వేలేసుకోక తప్పటం లేదు. సహజంగా 45 గ్రాములన్న గుడ్లను అందించాలి. దాంతో 70 క్యాలరీల పోషకాలు అందుతాయి. గుడ్ల సగటు బరువు కనిష్టంగా 25 గ్రాములు, గరిష్టంగా 35 గ్రాములు ఉంటే 50 క్యాలరీలు కూడా అందే పరిస్థితి లేదు.

పెట్టేది మూడు రోజులు.. లెక్క కట్టేది ఆరు రోజులు

ప్రతి ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వారంలో మూడు రోజులపాటు గుడ్లు అందించాలి. ఒక్కో విద్యార్థికి రూ.2.35 వంతున సదరు నిర్వాహకులు చెల్లించాల్సి ఉంటుంది. ఇంత వరకు బాగానే ఉన్నా, మూడు రోజులకు బదులు ఏకంగా ఆరు రోజులపాటు గుడ్లు పెడుతున్నట్లుగా చూపుతూ నిర్వాహకుల బిల్లుల నుంచి ఈ మొత్తాన్ని కట్ చేస్తున్నారు. ఒక్కో నిర్వాహకుల బిల్లుల నుంచి వారానికి రూ.14.10 కట్ అవుతోంది. అయితే ప్రస్తుత మార్కెట్‌లో గుడ్డు ధర రూ.4 ఉంది. ఈ ప్రకారం చూసినా, మూడు రోజులకుగాను ఒక్కో నిర్వాహకుడి ఖాతా నుంచి కేవలం రూ.12 మాత్రమే మినహాయించాలి. ఇందుకు భిన్నంగా రూ.14.10 చొప్పున మినహాయిస్తూ దోచుకుంటున్నారు. బుధవారం 'సాక్షి' కృష్ణా, గుంటూరు జిల్లాలోని పలు మండలాల్లోని కొన్ని బడులను ప్రత్యక్షంగా పరిశీలించి కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించింది.

ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించి..

గత నెల వరకు గుడ్ల కొనుగోలు బాధ్యత ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహించే వంట ఏజెన్సీలే నిర్వహించే వారు. ప్రభుత్వం ఈ నెల ఒకటో తేదీ నుంచి గుడ్ల సరఫరా చేసే బాధ్యతను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడంతో వారు రెండు వారాలకు ఒక్కసారే ఇస్తున్నారు. దీంతో చాలా వరకు పాడైపోతున్నాయి.

కృష్ణా జిల్లాలో..

- గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న కోడిగుడ్లు నాసిరకంగా ఉన్నాయి. సుమారు 400 మంది విద్యార్థులకుగాను వంట ఏజెన్సీ నిర్వాహకులు గుడ్లు ఉడక పెట్టగా అందులో 35 నుంచి 40 పాడైపోయాయి. గుడ్డు సైజు అతి తక్కువగా ఉండడంతోపాటు కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తుండడంతో పిల్లలు తినేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇదే స్కూల్‌లో వారం రోజుల క్రితం ఒకే రోజు 150 గుడ్లు పాడైపోవడంతో పిల్లలు తినకుండా వెనక్కి ఇచ్చేశారు.
- కైకలూరు ఓరియంటల్ స్కూల్‌లో గుడ్ల సైజులలో మార్పు కనిపించింది. ఎక్కువ శాతం గుడ్లు ఒడిలిపోయాయి. కైకలూరు హైస్కూల్‌లో గుడ్ల నుంచి పురుగులు వస్తున్నాయి. ముదినేపల్లి మండలం నరసన్నపాలెం, మండవల్లి 1, 2 పాఠశాలల్లో కోడుగుడ్లు చిన్నవిగా ఉన్నాయి. ఎక్కువ శాతం గుడ్లు కుళ్లిపోతున్నాయని ఏజన్సీలు చెబుతున్నాయి.
- గన్నవరం రూరల్ ప్రాంతం చిన అవుటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించేందుకు ఉడికించిన గుడ్లు పాడైపోయాయి. ఈ పాఠశాలలో 55 మంది విద్యార్థులకుగాను 29 గుడ్లు ఉడికించేందుకు ఇచ్చారు. ఇవి ఉడికించగా పైన పచ్చగా, లోపలి వైపు సొన నల్లగా మారింది. ఏజెన్సీ నిర్వాహకురాలు వీటిని ఉపాధ్యాయులకు చూపించడంతో వడ్డించవద్దని సూచించారు.
- మోపిదేవి మండలంలోని 43 పాఠశాలల్లో 3,181 మంది విద్యార్థులకుగాను వారానికి మూడు రోజులకు సరిపడా 9,543 కోడిగుడ్లు ఒకేసారి ఇవ్వడంతో నిల్వ ఉండి కొన్ని పగిలిపోయి దుర్వాసన వస్తున్నాయి. కొన్ని చోట్ల గుడ్ల నుంచి కోడి పిల్లలు బయటకు రావడం గమనార్హం.
- జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలో గుడ్డు సైజు తగ్గడమే కాకుండా విద్యార్థులకు అందజేసే 40 గుడ్లకు రెండు కుళ్లిపోయాయి. ఏజెన్సీదారులు గుర్తించి వాటిని పక్కన పెట్టేశారు. పెనుగంచిప్రోలులోని కె.ఎల్ పాఠశాల, ముచ్చింతాల యూపీ పాఠశాలలకు గుడ్లు సరఫరా కాలేదు.

గుంటూరు జిల్లాలో..

- వినుకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 900 మందికిగాను 550 మంది భోజనం చేశారు. చాలా మంది ప్లేట్లలో సగం గుడ్డు కనిపించడంతో దీనిపై ప్రశ్నించగా కొన్నిసార్లు అలాగే వస్తున్నాయని సమాధానం ఇచ్చారు.
- ముప్పాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాగంటివారిపాలెంలోని ఎంపీపీ(ఎ.ఎ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 586 మంది విద్యార్థులకుగాను 528 మంది హాజరయ్యారు. వీరిలో 400 మంది మధ్యాహ్న భోజనం చేశారు. గుడ్డు సైజుల్లో స్వల్ప వ్యత్యాసం ఉంది. ఒక్కో అట్టకు ఒకటి, రెండు చొప్పున చిన్న సైజు గుడ్లు ఉన్నాయి.

గుడ్లు పాడైపోతున్నాయి



ప్రభుత్వం ఒక్కొక్క గుడ్డు రూ. 2.35లకు సరఫరా చేస్తుంది. అయితే గుడ్డు సైజు తక్కువగా ఉండడంతోపాటు ఎక్కువ గుడ్లు పాడైపోతున్నాయి. గుడ్లు ఉడకపెట్టే సమయంలోనే దుర్వాసన వస్తున్నాయి. ఈ విషయాన్ని ఎంఈవోకు ఫిర్యాదు చేశాం. ఇప్పటికైనా గుడ్ల నాణ్యతతో ఉండే విధంగా అధికారులు శ్రద్ధ వహించాలి. సమ్మక్క, ఏజెన్సీ నిర్వాహకులు గన్నవరం

గుడ్డు సైజు తగ్గింది



వారం రోజుల క్రితం గుడ్డు సైజు తగ్గి నాణ్యత లోపించాయి. కొన్ని గుడ్లు దుర్వాసన వస్తుండడంతో తినలేక పడేస్తున్నాం. గతంలో బాగుండేవి. ఈ నెల నుంచి ఇచ్చే గుడ్లు బాగాలేవు. ఉడికించినవి నల్లగా మారి వాసన వస్తున్నాయి. వీటిని తింటే అనారోగ్యం పాలవడం ఖాయం. వెంకట్రావ్, పదో తరగత్తి, ఉంగుటూరు కృష్ణా జిల్లా

ఇళ్లల్లో మాకే సక్రమంగా రావడం లేదు



మధ్యాహ్న భోజన పథకం అమలు సక్రమంగానే ఉంది. దాదాపు 900 మంది విద్యార్థులు ఉండగా అందులో 550 మంది వరకు భోజనం చేస్తున్నారు. మా ఇళ్లలో వండుకొనే గుడ్లకే పైపెంకు సక్రమంగా రావడం లేదు. సి.హెచ్. లక్ష్మి పద్మజ, ఇన్‌చార్జిహెచ్‌ఎం, వినుకొండ గుంటూరు జిల్లా

వైఎస్సార్ సీపీ విజయం కోరుతూ పూజలు



అమరావతి: భవిష్యత్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయాలు సాధించాలని, జననేత జగన్ ఉజ్వల భవిష్యత్‌తో ముందుకు సాగాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మంగిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని వైకుంఠపుర క్షేత్ర వెంకటేశ్వరస్వామికి బుధవారం ప్రత్యేక పూజలు, శాంతి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కావటి మనోహరనాయుడు పాల్గొన్నారు. ఈ దర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించాలని, 2019 ఎన్నికలలో జగన్ ముఖ్యమంత్రి కావాలని పూజలు నిర్వహించామన్నారు. ఆలయంలో వెంకటేశ్వర స్వామికి అర్చకులు క్రోసూరు వెంకట లక్ష్మీనరసింహచార్యులు, విజయసారథి ఆచార్యులు శాంతి కల్యాణం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంగిశెట్టి కోటేశ్వరరావు, రాయల అప్పారావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, గుబ్బా కృష్ణయ్య, భవిరిశెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ పచ్చళ్ల తయారీని సహించం

జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా


పచ్చళ్ల విక్రేతల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర అధికారులు

గుంటూరు వెస్ట్: 'మీ వ్యాపార కాంక్ష వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఇక నుంచి ఇలాంటి పరిస్థితులను క్షమించబోమ'ని జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో ఆమె పచ్చళ్ల విక్రేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళగిరి, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఇటీవల దాడులు చేశామన్నారు. కొందరు కనీస ప్రమాణాలు కూడా పాటించడం లేదని తెలిపారు. వ్యాపారులకు సమస్యలుంటే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మరోసారి ఇటువంటి పరిస్థితులు కల్పిస్తే ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు. జిల్లా సరఫరాల అధికారి చిట్టిబాబు మాట్లాడుతూ నెలాఖరుకల్లా ప్రతి ఒక్కరూ లైసెన్స్ పొందాలన్నారు. కొందరు పోటీ కోసం ఇష్టం వచ్చినవి వాడుతున్నారన్నారు. ఇవే పచ్చళ్లు మనం తినగలమా అని వ్యాపారులను ప్రశ్నించారు. ప్రతి వ్యాపారీ పచ్చళ్ల తయారీకి కొనుగోలు చేసిన బిల్లులు జాగ్రత్త చేసుకోవాలన్నారు. జిల్లా పరువు తీసే పనులు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గౌస్ మొహిద్దీన్, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎ. శ్రీనివాసరావు, 50 మంది వ్యాపారులు పాల్గొన్నారు.



ఈరోజు

కరెంటు బిల్లుల చెల్లింపు

కర్లపాలెం : యాజలి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం విద్యుత్ సిబ్బంది కరెంటు బిల్లులు చెల్లించుకుంటారని విద్యుత్ ఏఈ యల్లావుల కోటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ బిల్లులు చెల్లించుకుంటామని ప్రస్తుత బిల్లులతోపాటు పాత బకాయిలు ఉన్నవారు చెల్లించి రసీదు తీసుకోవాలని ఆయన సూచించారు.

పిట్టలవానిపాలెం : చందోలు,కొత్తపాలెం,డేగలవారిపాలెం గ్రామాల్లో గురువారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చందోలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్తపాలెం, డేగలవారిపాలెం గ్రామాల్లో కరెంటు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

ఆధ్యాత్మికం

పిట్టలవానిపాలెం :మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు అర్చనలు జరుగుతాయి.మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుంది.

వైద్యం

పిట్టలవానిపాలెం :మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నేత్ర వైద్యసహాయకులు అందుబాటులో ఉంటారు. నేత్ర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి శుక్లాలు ఉన్నవారిని గుర్తించి ఉచితంగా శస్త్ర చికిత్స చేయిస్తారు.

పిట్టలవానిపాలెం :మండలంలోని భవనంవారిపాలెం శివారు రెడ్డిపాలెం సెంటర్‌లో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కూరగాయల సంత జరుగుతుంది.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల

నేనే రాజు నేనే మంత్రి	విజయకృష్ణ
లై	అన్నపూర్ణ
ఫిదా	అలంకార్
జయజానకీ నాయక	శ్రీనివాస

ఖాజీపాలెంలో..

జయజానకీ నాయక	విజయలక్ష్మి

కర్లపాలెంలో..

గౌతమీనంద	తిరుమల వెంకటేశ్వర

పిట్టవానిపాలెంలో...

జయజానకీ నాయక	వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్

ఆంధ్రా అభివృద్ధికి టంగుటూరి విశేష కృషి

తహసీల్దార్ టి. వల్లయ్య

బాపట్లటౌన్: ఆంధ్రా అభివృద్ధికి టంగుటూరి ప్రకాశం విశేష కృషి చేశారని తహసీల్దార్ టి. వల్లయ్య తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ టి. వల్లయ్య మాట్లాడుతూ ప్రతిభకు మారుపేరుగా నిలిచిన ధీరుడు ప్రకాశం అన్నారు. ఆంధ్రా రాజకీయాల్లో 50 ఏళ్లకు పైగా పనిచేశారని గుర్తు చేశారు. దక్షిణ భారతదేశంలోనే కాక, జాతీయస్థాయిలో ఎదిగిన ఆంధ్రనాయకుల్లో ప్రకాశం అగ్రగణ్యుడన్నారు. డాక్టర్ పీసీ సాయిబాబు మాట్లాడుతూ సహాయ నిరాకరణ ఉద్యమం నుంచి క్విట్ ఇండియా ఉద్యమం వరకు అన్ని స్వాతంత్రోద్యమ ఘట్టాల్లో చురుకుగా పాల్గొని పలుమార్లు జైలు కెళ్లారన్నారు. దేశం కోసం న్యాయవాద వృత్తినే కాక తన సర్వస్వాన్ని త్యాగం చేసిన త్యాగధనుడు ప్రకాశం అన్నారు. తొలి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రాంత అభివృద్ధికి ప్రకాశం బంగారు బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కె. రామారావు, కె. శ్రీనివాస్, దాసరి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

కర్లపాలెం: ఆంధ్రులు గర్వించదగిన వ్యక్తి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని ఎంపీపీ మాడా వెంకటరత్నం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఎంపీపీ మాడా వెంకటరత్నం, ఎంపీడీవో జె.ప్రశాంతి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కర్లపాలెం సర్పంచి బి. విజయ, జెడ్పీటీసీ జి.కన్నయ్య, ఈవోపీఆర్డి శరత్‌బాబు సీనియర్ అసిస్టెంట్ రజనీ, ఎంపీటీసీ సభ్యులు జి.మీరయ్య, నాయకులు పాల్గొన్నారు.



టంగుటూరి ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న తహసీల్దార్ టి. వల్లయ్య



ఆంధ్రకేసరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటరత్నం

తహసీల్దార్ కార్యాలయంలో ...

తహసీల్దార్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ నేటి యువత ప్రకాశం పంతులుగారి అడుగు జాడల్లో నడవాలని చెప్పారు. ప్రకాశం పంతులు సేవలకు గుర్తింపుగానే ఒంగోలు జిల్లాకు ప్రకాశం అని పేరుపెట్టారని ప్రసాద్ చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ సాంబశివరావు, వీఆర్వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **బాపట్ల:** స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని జరుపుకోవటం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ తోటమల్లీశ్వరి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తోట మాట్లాడుతూ ప్రకాశం పంతులు రాష్ట్ర తొలిముఖ్యమంత్రిగా చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు, వైస్ చైర్మన్ లేళ్ల రాంబాబు, మేనేజర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

పిట్టలవానిపాలెం: గణపతి నవరాత్రుల సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాల ప్రతిష్ట వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలపాలని చందోలు ఎస్ఐ డి. చెన్నకేశవులు ఉత్సవాల నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గణపతి ఉత్సవాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమతుల గురించి ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు విగ్రహాలను రహదారుల పక్కన ఏర్పాటు చేయరాదని, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది వెంకటేశ్వరరావు, గంగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు అనుమతి తీసుకోవాలి – ఎస్ఐ వెంకటరావు

కర్లపాలెం: వినాయక చవితి వేడుకలకు పోలీసుల అనుమతి తీసుకోవాలని కర్లపాలెం ఎస్ఐ ఎస్ వెంకటరావు చెప్పారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండలపంలో బుధవారం చవితి ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చందోలు ఎస్ఐ డి. చెన్నకేశవులు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన

బాపట్ల టౌన్: ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరగాలని ఎంఈవో ఎస్. నిరంజన్ తెలిపారు. పట్టణంలోని ఆజాద్ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లోని విద్యార్థులకు పట్టణంలోని చైతన్యజ్యూయలర్స్ అధినేత నరేష్ వితరణతో డైరీలను ఎంఈవో బుధవారం విద్యార్థులకు అందజేశారు. ఎంఈవో ఎస్. నిరంజన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజు ఇంటివద్ద ఏం హోంవర్క్ చేయించాలనే విషయాలను డైరీలో పొందుపరిచే విధంగా అందజేయటం హర్షణీయమన్నారు. యంగ్‌మెన్ వైశ్య అసోసియేషన్ సభ్యులు బొమ్మిశెట్టి గురుచరణ్, గట్టా సాయిప్రణీత్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం. భాస్కరరావు, ఎల్ఎల్. సామ్రాజ్యం పాల్గొన్నారు.

40 అడుగుల రోడ్డుగా అభివృద్ధి చేయాలి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రతిపక్షనేత షేక్ సయ్యద్ పీర్ డిమాండ్



బాపట్ల: బాపట్ల రైల్వేస్టేషన్ ఎదురుగా 40అడుగుల రోడ్డు వేయించటంతో పాటు ఆప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రతిపక్షనేత షేక్ సయ్యద్ పీర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కోన చాంబర్‌లో జరిగిన పార్టీ కౌన్సిలర్ల సమావేశంలో షేక్ సయ్యద్‌పీర్ మాట్లాడారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి రైల్వేస్టేషన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. మార్కెట్ నుంచి స్టేషన్ ఎదురుగా చంద్రకళాపార్కులో నుంచి డీఎస్పీ కార్యాలయం వద్ద ఉన్న రోడ్డును కలుపుతూ 40అడుగుల రోడ్డును వేయాలని కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారు. ఈ రోడ్డు వేసే కార్యక్రమంలో కెనరా బ్యాంకు సమీపంలో ఉన్న తాత్కాలిక ఇల్లును తొలగించి వారికి మరో చోట స్థలాలు కేటాయించాలని సూచించారు. ఎయిర్ ఫోర్సుకు వచ్చే భారీ వాహనాలు రైల్వేస్టేషన్ రోడ్డులో మలుపులు తిరగకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఇబ్బందులు తొలగిపోయేందుకు ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ మేరకు ఈ ప్రతిపాదనను కౌన్సిల్ దృష్టికి తీసుకుపోతామని చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్లు గేరా యేషయ్య, కాగిత సుధీర్‌బాబు, ముదుగు శేషమ్మ, గవిని ఇందిరా, జోగి రాజేశ్వరి, విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు ఆట్ల ప్రసాదరెడ్డి, నాయకులు గొర్రుముచ్చు వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటప్పయ్య, నాగవరపు కృష్ణగుప్తా ఉన్నారు.

ఆలస్యంగా ఆశల సాగు

- కరుణించిన వరుణుడు
- సాగుకు శ్రీకారం చుట్టిన అన్నదాతలు
- బాపట్లలో 8.8 సెం.మీ వర్షపాతం నమోదు
- ఎన్ఎల్ఆర్ 145 రకం వైపు రైతుల చూపు
- నాట్లు కంటే వెదపద్ధతి మేలంటున్న వ్యవసాయాధికారులు



బాపట్లలో నాట్లువేస్తున్న మహిళలు

బాపట్ల:

ఆశ, నిరాశల మధ్య రైతన్నలు ఈ ఏడాది వరిసాగుకు ఆలస్యంగా శ్రీకారం చుట్టారు. ప్రతి ఏడాది జూన్ నెల మూడో, నాలుగో వారాల్లోనే నారు మడులు సిద్ధం చేసుకొని నార్లు పోసుకునే రైతన్నలు ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగును నెలరోజుల ఆలస్యంగా ప్రారంభించారు. అయితే గత రెండు రోజుల నుంచి వరుణుడు కరుణించడంతో రైతన్నలు వరిసాగు పనులను ముమ్మరం చేశారు. ప్రతి ఏడాది జూన్ ప్రారంభం నుంచే తొలకరి జల్లులతో ప్రారంభమైన వర్షాలు జూలై మాసం వచ్చేసరికి సాధారణ వర్షపాతం కంటే బాపట్ల పరిసర ప్రాంతాల్లో ఎక్కువశాతం నమోదయ్యేది. అయితే ఈ ఏడాది వర్షాలు కనుచూపు మేరల్లో కనిపించకపోవడంతో అసలు నాట్లు పడుతాయా...లేదనే సందిగ్ధంలో ఉన్న అన్నదాతలు పొలాలకు ఎరువులు తోలేందుకు కూడా ముందుకు రాలేదు.

వరుణుడి కరుణతో వ్యవసాయ పనులకు శ్రీకారం..

గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు బాపట్లలో 8.8 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదైంది. సాధారణంగా ఆగస్టు మాసంలో 16 సెం.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటికే 30 సెం.మీ మేర నమోదైంది. దీంతో అన్నదాతలు పొలాల్లోకి వెళ్ళి గట్లువేసుకోవడం, వాటిని చదును చేసుకుని వాటిల్లో విత్తనాలు చల్లుకోవడంతోపాటు నిన్నటి వరకు బీడుభూములను తలపించేలా ఉన్నటువంటి పొలాలను సైతం దుక్కిదున్నించడం, వాటిల్లో ఎరువులు తోలే పనిలో అన్నదాతలు నిమగ్నమయ్యారు.


అన్నదాతల చూపు ఎన్ఎల్ఆర్ 145 వైపు..

బాపట్ల మండలంలో సాధారణ విస్తీర్ణం 37 వేల ఎకరాలు ఉంది. ప్రతి ఏడాది వీటిల్లో సుమారు మూడవంతుల మేర రైతులు బీపీటీ 5204 (సాంబమసూరి), నెంబర్లు రకాలైన 523, 92, ఎన్ఎల్ఆర్ 28523 (శ్రీరంగ) సాగు చేపట్టగా, ఇసుక నేలల్లోని ఎత్తిపోతల పథకాల కింద సాగుచేసే రైతులు మాత్రమే ఎన్ఎల్ఆర్ 145 వైపు మొగ్గు చూపేవాళ్లు. అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎన్ఎల్ఆర్ 145 రకంవైపు ఆయా గ్రామాల్లోని రైతులు మొగ్గుచూపుతున్నారు. వీటిల్లో కూడా స్థానిక వ్యవసాయ కళాక్షేత్రంలో పండించిన ధాన్యం నుంచి తయారు చేసిన విత్తనాలనే రైతులు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. వీటిల్లో పలురకాల తెగుళ్లను తట్టుకోనే సామర్థ్యం ఉండటంతో పాటు మేలురకం విత్తనాలనే వంగడాలుగా ఎంపిక చేసి పెట్టడంతో రైతులు ఆ విత్తనాలను కొనుగోలు చేసేందుకే మక్కువ చూపుతున్నారు.

వెదపద్ధతే మేలంటున్న వ్యవసాయాధికారులు...

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నార్లు పోసుకొని 25 రోజుల తర్వాత నార్లుపీకి నాట్లు వేసుకునే కంటే వెదపద్ధతిలో నాట్లువేసుకోవడం మేలంటున్నారు వ్యవసాయాధికారులు. సాగు ఆలస్యమయ్యే అవకాశం ఉండటంతో వెదపద్ధతిలో సాగుచేస్తే పైరు నీటి ఎద్దడిని తట్టుకోవడంతోపాటు, తక్కువ కాలంలోనే పంటచేతికొచ్చే అవకాశం ఉందన్నారు. వీటితోపాటు నారుపెంచడం, దమ్ముచేయటం, నాటు వేయించడం లాంటివి కలుపుకొని ఎకరాకు సుమారు రూ. 5 నుంచి 7 వేలు వరకు ఆదా చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం భూమిలో సరిపడ తేమశాతం ఉంటుంది కాబట్టి మొక్క త్వరిత గతిన బతికే అవకాశం ఉంటుందన్నారు. వాతావరణ మార్పులకు కారణమైన మిథేన్, నైట్రస్ ఆక్సైడ్ వాయువులు ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుంది. తద్వారా వాతావరణంలో కలిగే ప్రతికూల మార్పులను కూడా వెదసాగు తట్టుకుంటుంది.

గుణాత్మక విద్యను అందించాలి: ఎంఈవో



మాట్లాడుతున్న ఎంఈవో వి. వెంకటేశ్వరరావు

పిట్టలవానిపాలెం: విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఎంఈవో వి. వెంకటేశ్వరరావు తెలిపారు. మండల విద్యావనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు జరుగుతున్న టెలికాన్ఫరెన్సు బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస సామర్థ్యం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణను ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ ఎఎంవో మోజెస్ డీఎల్ఎంటీ అనిల్, సీఆర్పీలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే అంటువ్యాధులు దూరం



ముత్తాయపాలెంలోని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న వైద్యశాఖ సిబ్బంది

బాపట్ల టౌన్: పరిసరాల పరిశుభ్రతతోనే అంటువ్యాధులను నివారించవచ్చని ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ముత్తాయపాలెం గ్రామంలో బుధవారం సిబ్బందితో కలిసి గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నివాసగృహాల సమీపంలో ఎప్పుడు కూడా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా నివాసగృహాలకు దగ్గరలో పాతటైర్లు, కొట్టిన కొబ్బరిబొండాలను తొలగించాలన్నారు. దోమలు కుట్టడం వలన డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రం చేసుకొని నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్, సున్నాలు చల్లించాలన్నారు. ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్ వసుంధర, ఎఎన్ఎం విజయలక్ష్మి, ఆశా వర్కర్లు నక్కల ఇందుమతి, సోమమ్మ పాల్గొన్నారు.

క్రెడిట్ క్యాంపునకు విశేష స్పందన

కర్లపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన క్రెడిట్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. వివిధ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న 20 గ్రామ పంచాయతీల్లోని అభ్యర్థులు క్రెడిట్ క్యాంపునకు హాజరయ్యారు. క్రెడిట్ క్యాంపు మెంబరు, ఎంపీపీ మాడా వెంకటరత్నం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి క్రెడిట్ క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జె.ప్రవాంతి, ఈవోపీఆర్డీ శరత్‌బాబు, క్రెడిట్ క్యాంపు సభ్యులైన జెడ్పీటీసీ సభ్యుడు గుంపుల కన్నయ్య, సర్పంచులు బొద్దుకూరి విజయ, లీలాప్రసాద్, వెంకయ్య, ఎంపీటీసీ సభ్యులు మల్లారపు వీరయ్య, కట్టా సుజాత, బ్యాంకు మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

కోనోవీడర్ యంత్రంపై రైతులకు అవగాహన

కర్లపాలెం: వరిలో కలుపు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని బాపట్ల ఏడీఏ ఏవీఎస్ శాస్త్రి తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం యాజలి గ్రామంలో కలుపును నివారించే కోనోవీడర్ యంత్రంపై రైతులకు అవగాహన కల్పించారు. కోనోవీడర్‌ను వరిసాళ్లలో తిప్పుతూ కలుపు నివారించుకోవచ్చునని చెప్పారు. కలుపును సమగ్రంగా నివారించుకోవటం వలన వేసే ఎరువు వరి మొక్కలకు పడుతుందని తెలిపారు. ఏవో వాసంతి మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో విస్తరణాధికారులు సృజనకుమారి పాల్గొన్నారు.

ఆన్‌లైన్ వినియోగంపై అవగాహన

విశ్వవిద్యాలయం ఆచార్యులు పి. వెంకట సుందరానంద్



సమావేశంలో మాట్లాడుతున్న హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఆచార్యులు వెంకట సుందరానంద్

బాపట్లటౌన్: వ్యవసాయ రంగంలో ఆన్‌లైన్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఆచార్యులు పి. వెంకటసుందరానంద్ తెలిపారు. పట్టణంలోని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో బుధవారం రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల ఉద్యోగులకు ఇంటర్నెట్ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. ఇంటర్నెట్ ద్వారా పండించిన పంటలు ఏ విధంగా భద్రపరుచుకోవాలి, వాటిని ఎలా మార్కెటింగ్ చేసుకోవాలనే అంశాలపై కూడా తెలుసుకోవచ్చన్నారు. ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌డి. చక్రపాణి పాల్గొన్నారు.

ఆటో కార్మికులను వేధించడం సరికాదు

ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభానీ



బాపట్ల టౌన్: ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఉన్నత చదువులు చదివిన యువత ఆటో కార్మికులుగా మారుతున్నారని, వారిని నిత్యం కేసుల పేరుతో వేధించడం సరికాదని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ. సుభానీ తెలిపారు. ఆటో కార్మికులపై పోలీసులు, ఆర్టీఏ అధికారులు పెడుతున్న అక్రమ కేసులకు నిరసనగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సుభానీ మాట్లాడుతూ ఎంతో ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వకపోగా, వారికి ఇస్తానని చెప్పిన నిరుద్యోగ బృతి ఇవ్వకుండా యువకులను ఇబ్బందులకు గురిచేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. బ్రతుకుదెరువు కోసం ఆటో కార్మికులుగా మారిన యువకులను నిత్యం కేసుల పేరుతో ఎందుకు వేధిస్తున్నారంటూ ఆగ్రహించారు. ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులను, ప్రయాణికులను కిక్కిరిసి ఎక్కించినా పట్టించుకోని అధికారులు ఆటో కార్మికులపై ప్రతిరోజు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పన్నులు తగ్గించి, ఆటో కార్మికులపై జరుగుతున్న అక్రమ కేసులను నియంత్రించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయటం ఖాయమన్నారు. సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఉయ్యూరు శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నాయకులు వై. శ్రీనివాసరావు, ఎన్. కోటేశ్వరరావు, బుజ్జి, అశోక్ పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

పట్టణ సీఐ ఎ. వెంకటేశ్వరరెడ్డి

బాపట్ల టౌన్: నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పట్టణ సీఐ అసోది వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. పట్టణంలోని జీబీసీ రోడ్డులో బుధవారం వాహనాలు తనిఖీ చేశారు. వాహన చోదకులు తప్పనిసరిగా లైసెన్స్‌లు, ఆర్ సీ బుక్, పర్మిట్‌లను కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించినా, ఆటో వెనుకభాగంలో ప్రయాణికులు ఎక్కించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	-3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	-7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	-15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	-5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	- 250 ఖాళీ
వసంతోత్సవం	-150 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	-200 ఖాళీ

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

జీజీహెచ్ వైద్యసేవలు



15వ నంబరు గది–జీర్ణకోశ వ్యాధులు
10వ నంబరు గది– నరాల జబ్బులు
20వ నంబరు గది– న్యూరో సర్జరీ
26వ నంబరు గది– పిడియాట్రిక్ సర్జరీ
24వ నంబరు గది–రక్తపరీక్షలు
12వ నంబరు గది–అల్ట్రాసౌండ్ పరీక్షలు
2వ నంబరు గది– ఓపీ(ఉదయం 8– 11.30 వరకు)

గురువారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6.00 గంటలు. సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు. సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు.సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు. సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా)
రాత్రి 10.45 గంటలు. సీట్లు 22 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా)
రాత్రి 11.15 గంటలు. సీట్లు 35 ఖాళీ.
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలు.సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలు.సీట్లు 23 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలు.సీట్లు12 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 28 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 26 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 10.15 గంటలు. సీట్లు 28 ఖాళీ.

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు.
- తెల్లవారుజామున 3 గంటలకు దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ. 6–00 గంటలకు యాగ శాల లో నవగ్రహ హోమం
- ఉదయం 6 -00, 10–45, 4–45 గంటలకు త్రికాలార్చన పూజ
- ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు రుద్రహోమం
- ఉదయం 9 గంటలకు లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవార్చన, శాంతి కళ్యాణం, ఛండీహోమం
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయినీ, మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, 6 గంటలకు పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూత.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

నిమ్మకాయల ధరలు

తెనాలి టౌన్ : తెనాలి మార్కెట్‌లో బుధవారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.1300 గరిష్ట ధర రూ.1950 మోడల్‌ధర రూ.1600 పలికింది.

పసుపు ధరలు

దుగ్గిరాల :స్థానిక పసుపు యార్డులో మంగళవారం 285 బస్తాలు పోతలు పోశారు. సరుకు కనిష్ట ధర రూ.5,500. గరిష్ట ధర రూ.6,812. మోడల్ ధర రూ.6,812 పలికింది. కాయ కనిష్ట ధర రూ.2,300. గరిష్ట ధర రూ.7,000. మోడల్ ధర రూ.6,850 పలికింది.

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 5,527 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 2,840 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్ కాల్వకు 1,187, తూర్పు కాలవ్కు 404, పశ్చిమ కాల్వకు 203, నిజాంపట్నం కాలువకు 319, హై లెవల్ చానల్‌కు 280 క్యూసెక్కుల విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్ :నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం బుధవారం 500.20 అడుగుల వద్ద ఉంది. ఇది 115.6264టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 387, లాసెస్‌కు 221 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 608 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 608 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 782.30 అడుగుల వద్ద ఉంది. ఇది 21.2552 టీఎంసీలకు సమానం.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	47	దోస	10
వంకాయ	28	సొర	8
బెండ	20	పొట్ల	14
మిర్చి	20	పెద్ద చిక్కుళ్ళు	31
కాకర	23	చామ	28
బీర	17	బీట్‌రూట్	24
క్యాబేజి	21	కీర	20
క్యారెట్	57	ఫ్రెంచిబీన్స్	56
దొండ	27	క్యాప్సికం	44
బంగాళదుంప	16	అల్లం	68
ఉల్లిపాయలు	29		
గోరుచిక్కుళ్లు	22		

కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	176
చికెన్ స్కిన్‌లెస్	186

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
35.2°/23.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	మనసులో మాట
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్ఎక్స్ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్




మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పీసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

మా కడుపుకోత తీర్చేదెవరు ?

- పోస్టుమార్టాన్ని అడ్డుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- గురుకుల పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం

సత్తెనపల్లి :

అచ్చంపేట ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డలు చనిపోయారంటూ తల్లిదండ్రులు, బంధువులు బుధవారం ఆందోళన చేపట్టారు. పట్టణంలోని ఏరియా వైద్యశాలలో ఉన్న ఇద్దరు విద్యార్థుల మృతదేహాలకు కళాశాల యాజమాన్యం వచ్చే వరకు పోస్టుమార్టం జరపడానికి వీల్లేదంటూ ఆందోళన నిర్వహించారు. అచ్చంపేట ఇన్‌చార్జి ఎస్‌ఐ సురేష్‌బాబుతో వాగ్వివాదానికి దిగారు. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన వల్లాబత్తిని అనిల్ కుమార్, బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడేనికి చెందిన చల్లా ఆదినారాయణలు అచ్చంపేట గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. వీరు అచ్చంపేట–వేల్పూరు గ్రామాల మధ్య సిగ్నల్ పోల్‌ను ద్విచక్రవాహనంతో ఢీకొని మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే. అసలు కళాశాలలో ఉండాల్సిన విద్యార్థులు బయటకు ఎందుకు వచ్చారని మృతుల తల్లిదండ్రులు ప్రశ్నించారు. అనుమతులకు విరుద్ధంగా ఎలా పంపారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతిపై కళాశాల నుంచి ఎలాంటి సమాచారం రాలేదని, పోలీసులే ఫోన్ చేసి పిల్లలు చనిపోయారని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన మంగళవారం జరిగితే బుధవారం ఉదయం 11 గంటల వరకు కూడా యాజమాన్యం రాకపోవడం, తమతో మాట్లాడక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు వచ్చి జరిగిన సంఘటనపై విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగులపై చర్యలు తీసుకునే వరకు పోస్టుమార్టం నిర్వహించడానికి వీల్లేదని పట్టుబట్టారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వైద్యశాల వద్దకు చేరుకోవడంతో ఆయనతో వాదనకు దిగారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, కళాశాల యాజమాన్యం మధ్య చర్చలు కొలిక్కిరావడంతో బుధవారం సాయంత్రం మృత దేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు.



పట్టణంలోని ఏరియా వైద్యశాల పోస్టుమార్టం గది వద్ద ఎస్‌ఐ సురేష్‌బాబుతో మృతుల బంధువులు, కుటుంబ సభ్యుల వాగ్వివాదం

టిప్పర్ ఢీకొని ఇద్దరు దుర్మరణం



ఘటన స్థలంలో రమేష్, నిరీక్షణరావు మృతదేహాలు

పెదగొట్టిపాడు (ప్రత్తిపాడు) : వేగంగా వస్తున్న టిప్పర్, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం... ప్రత్తిపాడు మండలం గనికపూడికి చెందిన నీలం రమేష్ (33), జొన్నలగడ్డ నిరీక్షణరావు (35) బుధవారం మధ్యాహ్నం నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడు నుంచి ద్విచక్రవాహనంపై గనికపూడికి వెళుతున్నారు. అదే సమయంలో గొట్టిపాడు వైపు నుంచి డస్ట్ లోడుతో ప్రత్తిపాడు వైపు వస్తున్న టిప్పర్ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని దుండిగుల కుంట సమీపంలో ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎస్.ఐ. శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకుని సమాచారాన్ని చేబ్రోలు సీఐ జి రవికుమార్‌కు తెలియజేశారు. అక్కడకు చేరుకున్న ఆయన ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. మృతులిద్దరికీ భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

న్యాయం జరిగిన తరువాతే..

మృతదేహాల్ని జీజీహెచ్‌కు తరలించేందుకు మృతుల బంధువులు అభ్యంతరం తెలిపారు. టిప్పర్ యజమాని వచ్చి న్యాయం చేసే వరకు వీల్లేదని పట్టుబట్టారు. దీంతో సీఐ జి. రవికుమార్, ఎస్ఐ శ్రీనివాసలు బంధువులు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, స్థానిక పెద్దలతో మాట్లాడారు. టిప్పర్ యజమానిని పిలిపిస్తామని, డ్రైవర్‌ను కూడా అరెస్టు చేస్తామని సీఐ హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



నల్లబోయిన గురువులు(ఫైల్)

దాచేపల్లి : వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కట్టా ఆనంద్ మంగళవారం తెలిపారు. నడికుడి పంచాయతీ పరిధిలోని నారాయణపురానికి చెందిన నల్లబోయిన గురువులు ఈనెల 19న ఇంటిలో నుంచి బయటకు వెళ్లారు. తిరిగి రాకపోవటంతో కుటుంబ సభ్యులు గ్రామంతో పాటు బంధువుల ఇళ్లలోనూ ఆరాతీశారు. ఆచూకీ లభించకపోవటంతో ఆయన కుమార్తె శిరీషా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గురువులు ఆచూకీ తెలిస్తే 9440796239 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

కాపు సారా బట్టీలపై ఎక్సైజ్ దాడులు



బెల్లం ఊటను పారబోస్తున్న ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

అచ్చంపేట : కాపు సారా తయారీ బట్టీలపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేసి 500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని మాదిపాడు పంచాయతీ పరిధి కంచుబోడు తండాలో బుధవారం చోటుచేసుకుంది. తండా పరిధిలోని అడవిలో రహస్యంగా తయారు చేస్తున్న కాపు సారా బట్టీలపై ఎక్సైజ్ స్పెషల్ టీముకు చెందిన సీఐ వీరాంజనేయులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ సిబ్బందితో దాడులు చేశారు. అయితే, బట్టీల నిర్వాహకులు పరారయ్యారు. బట్టీల్ని కూలగొట్టి, బెల్లం ఊటను పారబోశారు.

విద్యుత్ తీగలు తగిలి యువకుడి మృతి

- కుక్క నుంచి కోడిని రక్షించబోయి మృత్యువాత
- మూడు అడుగుల ఎత్తులో వైర్లు
- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

మోరవాగుపాలెం (చెరుకుపల్లి) : కుక్క నుంచి కోడిని రక్షించే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పడమటి మోరవాగుపాలెంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పులుగు సుబ్బారెడ్డి, శీనమ్మలకు ఇద్దరు కొడుకులున్నారు. చిన్నవాడైన శివారెడ్డి(25) కూలీ పనులు చేస్తుంటాడు. తన ఇంట్లో ఉన్న కోళ్లను కుక్క కరుస్తుందని సాయంత్రం కర్ర తీసుకుని దాన్ని వెంటబడ్డాడు. ఈ క్రమంలో ఇంటి పక్కనే ఉన్న చెరువు వద్ద దట్టంగా పెరిగిన చెట్ల మధ్య మూడు అడుగుల ఎత్తులో ఉన్న వైర్లకు తగిలి అక్కడికక్కడే విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. కుమారుడు కోసం గ్రామంలో గాలిస్తుండగా, బుధవారం వారి ఇంటి పక్కనే ఉన్న చెట్లలో దుర్వాసన రావడంతో మృతదేహాన్ని గుర్తించారు. దీంతో మృతుని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణాలను తెలుసుకున్నారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు చెరువు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి. రాజేశ్వరరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

చెరువు పక్కనే ఉన్న విద్యుత్ వైర్లను ఎత్తు పెంచాలని పలుమార్లు విన్నవించుకున్నా యజమాని మాత్రం పట్టించుకోలేదంటూ గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఓ మేక తీగలు తగిలి చనిపోయింది. 15 అడుగుల ఎత్తులో ఉండాల్సిన మెయిన్ విద్యుత్ వైర్లు 3 అడుగల ఎత్తులో ఉండటం ఏమిటని ప్రజలు అధికారుల్ని, చెరువు యజమానిని నిలదీస్తున్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై జి. రాజేశ్వరరావు (ఇన్‌సెట్)లో పులుగు శివారెడ్డి(ఫైల్)

వృద్ధుడి అదృశ్యం



తాడిబోయిన శివయ్య(ఫైల్)

కురగల్లు (మంగళగిరి) : మండలంలోని కురగల్లు గ్రామానికి చెందిన తాడిబోయిన శివయ్య (65) కనిపించడం లేదని మంగళగిరి రూరల్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మంగళగిరిలో శుభ కార్యానికి ఈనెల 19న వెళ్లిన ఆయన తిరిగి ఇంటికి రాలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో గాలించినా ఆచూకీ లభించక పోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొచ్చర్లలో చోరీకి విఫలయత్నం



బీరువాలోని ఆభరణాలను పరిశీలిస్తున్న పోలీసులు

ఈపూరు : ఇంటిలోని వారంతా ఊరు వెళ్లిన సమయంలో చోరీకి విఫలయత్నం జరిగిన సంఘటన మండలంలోని కొచ్చర్ల గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మండవ రామారావు కుటుంబ సభ్యులు మంగళవారం ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లారు. దీన్ని గమనించిన చోరులు రాత్రి ఇంట్లోకి ప్రవేశించి బీరువాను పగలగొట్టారు. లాకర్‌ను తెరవడానికి విఫలయత్నం చేసినా రాకపోవడంతో వదిలేశారు. బీరువాలోని వస్తువులన్నింటినీ చిందరవందరగా పడేసి వెళ్లి పోయారు. చోరీని రామారావు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. మధ్యాహ్నానికి గుంటూరు నుంచి వచ్చిన క్లూస్ టీం సీఐ వెంకటేశ్వరరావు, ఈపూరు ఎస్ఐ పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో బీరువాలోని లాకర్‌ను పగలగొట్టారు. అందులో నగదు, బంగారాన్ని కదిలించకపోవడంతో పోలీసులు, ఇంటి యజమాని ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో క్లూస్‌టీం సురేంద్ర, ఈపూరు హెచ్‌సీ రాఘవయ్య పాల్గొన్నారు.

గుంటూరు | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

మెట్ట భూములను బంగారు భూములుగా మార్చేందుకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విశేష కృషి చేశారు.. సుమారు రూ.300 కోట్లతో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు పూర్తి చేశారు.. ఆ పథకాలు నేడు గాలిలో దీపాలుగా మారాయి.. కృష్ణానదిలోని సంపుల వద్దకు నీరు రాకపోవడం.. కిలోమీటరుకు పైగా పొక్లెయినర్‌తో కాలువలు తీస్తున్నా ఉపయోగం లేకపోవడం.. వెరసి పెదకూరపాడు నియోజకవర్గంలో కోట్లతో నిర్మించిన పథకాలు నిరుపయోగంగా మారాయి.



త్యాళ్లూరు ఎత్తిపోతల పథకానికి నీరందక నదిలో తవ్విన కాలువ

ఉత్తపోతల పథకాలు

- నీరందక నిరుపయోగంగా మారిన వైనం
- సాగునీరు అందని పరిస్థితి
- ఇబ్బంది పడుతున్న రైతులు

అమరావతి: నియోజకవర్గంలో సాగు నీరందించేందుకు ధరణికోట, బలుసుపాడు, 75త్యాళ్ళూరు, అత్తలూరు, మునుగోడు, దిడుగు, పొందుగల ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. వీటి కింద 16390 ఎకరాలు ఉన్నాయి. ప్రస్తుతం సాగుకు నీరందని పరిస్థితి. బలుసుపాడు ఎత్తిపోతల పథకం 3091 ఎకరాల ఆయకట్టుకు, ధరణికోట ఎత్తిపోతల పథకం ద్వారా 2413 ఎకరాల ఆయకట్టుకు, 75త్యాళ్లూరు ఎత్తిపోతల పథకం ద్వారా 4469ఎకరాల ఆయకట్టుకు, సాగు నీరు అందుతుంది. అలాగే అత్తలూరు ఎత్తిపోతల పథకం నుంచి 1330 ఎకరాల ఆయకట్టుకు, దిడుగు ఎత్తిపోతల పథకం ద్వారా 2650 ఎకరాల ఆయకట్టుకు, పొందుగల ఎత్తిపోతల పథకం 500 ఎకరాల ఆయకట్టుకు, మునగోడు ఎత్తిపోతల పథకం ద్వారా 1937 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంది.

నదిలో నీరందకపోవటం పెద్ద సమస్య

ప్రస్తుతం ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన కృష్ణానదిలో సంపుల వద్దకు నీరు కోసం సుమారు కిలోమీటరుకు పైగా ప్రత్యేకంగా పొక్లెయినర్ ద్వారా కాలువలు తీయిస్తున్నా ఉపయోగం ఉండటం లేదు. మిర్చి పంట సాగులో భాగంగా మొక్కలు నాటుకోవటానికి, వరినాటు వేయటానికి అవసరమైన నీటిని ఎత్తిపోతల పథకాలు అందించలేని పరిస్థితి. ప్రస్తుతం నదిలో భూగర్భ జలాలు తగ్గి నీటిలోతు తక్కువగా ఉండటం వల్ల ఎత్తిపోతల పథకాల మోటార్లలోకి నీటితోపాటు రాళ్లు, ఇసుక చేరటంతో మరమ్మతులకు వేలాది రూపాయల ఖర్చు చేయాల్సి వస్తుంది.

లిఫ్టులకూ ఇబ్బంది

గతంలో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇసుక రీచ్‌ల్లో ఇష్టారాజ్యంగా డ్రెడ్జర్లతో తవ్వకాలు జరపటం వల్లే వందల కోట్ల రూపాయలతో నిర్మించి, లక్షలాది ఎకరాలకు సాగు నీరందిస్తున్న 15వరకు ఉన్న ఎత్తిపోతల పథకాలకు నీరందటం లేదు.

పులిచింతలలో నీరు లేదు

గతేడాది పులిచింతల ప్రాజెక్టులో నీరు ఉండటంతో ఏడాది మొత్తం విడతల వారిగా నీరు వదలగా, లిఫ్టుల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు వచ్చింది. ఈ ఏడాది ప్రస్తుతం నీరు లేకపోవటంతో పంటలను కాపాడుకోవటం ఎట్లా అని రైతుల్లో ఆందోళన మొదలైంది.

నిర్వహణకు నిధుల కరవు

గతంలో ఎత్తిపోతల పథకాలలో పాతవాటికి మరమ్మతులు, నిర్వహణ ఖర్చులను రైతు కమిటీలకు నిధులు మంజూరు చేసేవారు. ప్రస్తుతం ఎటువంటి నిధులు మంజూరు చేయకపోవటంతోపాటు రైతులకు సమృద్ధిగా నీరందించలేక పోవటంతో వారి నుంచి వసూళ్లు కూడా రాక లిఫ్టు ఇరిగేషన్ నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.



దిడుగు ఎత్తిపోతల నదిలో తవ్విన కాలువ

మిరప చేలు తడపటం ఎట్లా



ఈ ఏడాది ఇప్పటికీ నదిలో నీరు లేదు. మిర్చిపైరుకు తడులు పెట్టాలంటే భయమేస్తోంది. పదిహేనేళ్ల క్రితం మిర్చిపైరుకు సాగునీరు కోసం వేల రూపాయలు ఖర్చుతో ట్యాంకర్ల ద్వారా పెట్టుకున్నాం. మళ్లీ ఆ పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాం.

– మొకరాల ప్రేమ్‌కుమార్, ఆయకట్టు రైతు, మునగోడు

నీరందించటం కష్టమే



నాగార్జునసాగర్, శ్రీశైలం, పులిచింతల ప్రాజెక్టులలో నీరులేదని తెలుస్తోంది. దీంతో రైతుల దగ్గర నీటితీరువా వసూలు చేయాలన్నా చేయలేని పరిస్థితి. నీరు అందించలేకపోతే మరిన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఎత్తిపోతల నిర్వహణ కష్టమే.

– భవిరిశెట్టి హనుమంతరావు, చైర్మన్, బలుసుపాడు ఎత్తిపోతల పథకం

కమిటీలే చూసుకోవాలి

ఎత్తిపోతల పథకాలకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదు. మరమ్మతులు, నిర్వహణ రైతు కమిటీలే చూసుకోవాలి. ప్రస్తుతం ఎత్తిపోతల పథకాలకు 16 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నాం. ఈ ఏడాది నీరందించటంపై కార్యాచరణ రూపొందించ లేదు.

– రాజు, ఏఈ, ఏపీఎస్ఐడీసీ

మార్కెట్‌లోకి హ్యుందాయ్ వెర్నా కొత్త వెర్షన్



భవానీపురం (విజయవాడ): కుశలవ హ్యుందాయ్ లబ్బీపేట షోరూంలో హ్యుందాయ్ ది నెక్స్‌ట జనరేషన్ వెర్నా (ఐదోతరం) వెర్షన్‌ను బుధవారం మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టారు. సంస్థ డైరెక్టర్ చుక్కపల్లి సిద్ధార్థ, జనరల్ మేనేజర్ అబ్దుల్ బాసిత్, సుందరం ఫైనాన్స్ మేనేజర్ ఎస్‌డీఎన్ శ్రీనివాస్, ఎస్‌బీఐ మేనేజర్ డాక్టర్ ప్రసాద్, హెచ్‌డీఎఫ్‌సీ మేనేజర్ ఎ.పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్కపల్లి సిద్ధార్థ మాట్లాడుతూ ది నెక్స్‌ట జనరేషన్ వెర్నా 1.6 లీటర్ పెట్రోల్, డీజిల్ ఇంజన్‌తో ఆకర్షణీయమైన ధరలలో రూ.7.99 – 12.61 లక్షల (ఎక్స్ షోరూం) మధ్య లభిస్తాయన్నారు. ఆకర్షణీయమైన డిజైన్, బెస్ట్ ఇన్ సెగ్మెంట్ ఫీచర్స్, సన్‌రూఫ్, 7.0 ఎవిఎన్, క్రూస్ కంట్రోల్స్, 6 ఎయిర్‌బ్యాగ్స్, వెంటిలేటెడ్ సీట్లు, డైమండ్ కట్ ఎర్రైవల్స్, ప్రొజక్టెడ్ హెడ్ ల్యాంప్, మూడు ఏళ్ల అన్ లిమిటెడ్ వారెంటీ, సరికొత్త కలర్స్‌తో అందుబాటులో ఉన్నాయని వివరించారు. వెర్నా కొత్త వెర్షన్ ప్రారంభ ధరలు మొదటి 20000 వినియోగదారులకు మాత్రమే వర్తిస్తాయని, అనంతరం కొత్త ధరలు నిర్ణయిస్తామని హ్యుందాయ్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు. సేల్స్ మేనేజర్ ఎమ్.వెంకటేశ్వరరావు, సేల్స్ కన్సల్టెంట్స్, ఫైనాన్షియర్స్ పాల్గొన్నారు.

ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులకు గుర్తింపు

సీఐఐ ఏపీ చైర్మన్ జేఎస్ఆర్‌కే ప్రసాద్



మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): దేశ ఆర్థికాభివృద్ధిలో నవకల్పనలే కీలకమని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సి.ఐ.ఐ.) ఆంధ్రప్రదేశ్ చైర్మన్ జె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ అన్నారు. పి.బి.సిద్ధార్థ ఆడిటోరియంలో మంగళవారం ప్రారంభమైన ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపుతోపాటుగా విలువ ఉంటుందన్నారు. యువత విభిన్నమైన ఆలోచనలతో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సామాజిక కోణంలో సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనలతో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలన్నారు. గ్లోబల్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో తరుణ్, సిద్ధార్థ కళాశాల డీన్ రాజేష్, సిద్ధార్థ అకాడమీ సభ్యురాలు శశికళ, డైరెక్టర్ బాబూరావు సదస్సులో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల్ని గాలికి వదిలేసిన టీడీపీ

వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకుడు కోగంటి ధనుంజయ



సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయ

కూరాడ (గుడ్లవల్లేరు) : రాష్ట్రంలో ప్రజా సమస్యల్ని గాలికి వదిలేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు నంద్యాల ఉప ఎన్నికల వద్ద తిష్ట వేసి తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకుడు కోగంటి ధనుంజయ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన కూరాడ వైఎస్సార్ సీపీ నేత మహారెడ్డి మురళీకృష్ణ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కేవలం డబ్బు, మద్యాన్ని ఎరగా చూపి గెలిచేందుకు టీడీపీ నేతలు సర్వశక్తులు ఒడ్డుతున్నారని ఆరోపించారు. నంద్యాల, కాకినాడ ఉప ఎన్నికల్లో తమ పార్టీ అఖండ విజయాన్ని సాధించటం తథ్యం అన్నారు. టీడీపీకి అంతిమ రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కోటప్రోలు నాగు, పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు తాళ్లూరి మాధవ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న యంత్రాల ప్రదర్శన

గుంటూరు రూరల్ : చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, అదేవిధంగా రైతులకు అదనపు ఆదాయాన్ని కలిగిస్తాయని కమిషనరేట్ ఫామికనైజేషన్ జేడీఏ హరిబాబుచౌదరి తెలిపారు. బుధవారం మండలంలోని నల్లపాడు గ్రామంలోని ఏపీ ఆగ్రోస్ ప్రభుత్వ సంస్థలో మిత్ర ఆగ్రో మిషనరీస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల పునరుద్ధరణ యంత్రాలతో సులభతరంగా చిరుధాన్యాల శుద్ధి చేసే ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఏపీ ఆగ్రోస్ స్టేట్ మేనేజర్ విద్యాసాగరరావు అధ్యక్షత వహించారు. హరిబాబచౌదరి మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలతో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అర్జించవచ్చన్నారు. చిరుధాన్యాలైన కొర్రలు, ఆరికెలు, వరిగెలు తదితరాలు వరికంటే 10 రెట్లు పొట్టు ధృడంగా ఉంటుందని అందువల్ల ప్రత్యేక యంత్రాల ద్వారా పొట్టును వదిలించినటయితే మార్కెట్‌లో అధిక ధరను రైతులు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మిత్ర ఏజెన్సీ ద్వారా 7 జిల్లాల్లో 44 మండలాలను ఎంపిక చేసిందని ఆయా మండలాల రైతులకు చిరుధాన్యాల సాగు, వాటి పునరుద్ధరణపై అవగాహన కల్పించి వాటిని శుద్ధి చేసి మార్కెట్‌లోకి మార్కెట్ ధరను పొందేందుకు చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటును చేపట్టిందన్నారు. అనంతరం యంత్రాల పనితీరును పరిశీలించారు. మిత్రా ఆగ్రోస్ ఏజెన్సీస్ ప్రొప్రయిటర్ బాలసుబ్రమణ్యం, ఏవో మధు, జిల్లా రీజినల్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.



యంత్రాల వివరాలు తెలుసుకుంటున్న జేడీఏ

వరలక్ష్మి వ్రతాలు జరిగే శ్రావణ మాసాలు వచ్చి వెళుతూనే ఉన్నాయి కానీ, లక్ష్మి స్వరూపాలుగా భావించే ఆడ పిల్లలకు చెప్పిన మేలు చేయడానికి టీడీపీ సర్కారు పూనుకోవడం లేదు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడచినా ఆ ఊసే ఎత్తడం లేదు. దీంతో చంద్రబాబు అట్టహాసంగా ప్రకటించిన 'మహాలక్ష్మి పథకం' అటకెక్కింది.

- టీడీపీ మేనిఫెస్టోలో ఆడ పిల్లల్ని కన్నవారికి అరచేతిలో వైకుంఠం
- అధికారంలోకి వచ్చాక అనేక వర్గాలకు కలిగినట్లే వారికీ ఆశాభంగం
- జిల్లాలో ఆ పథకానికి సంబంధించి కదలిక లేని వేలాది దరఖాస్తులు
- ఆన్‌లైన్ నుంచి అంతకు ముందు పథకం 'బంగారు తల్లి' తొలగింపు


చిన్నారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు (ఫైల్)

'మహాలక్ష్మి'కి మంగళమేనా?

తాడేపల్లి రూరల్ : ఆడ పిల్లల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన మహాలక్ష్మి పథకానికి మంగళం పాడేసినట్లుంది. ఆడ శిశు మరణాలను, బాల్య వివాహాలను అరికట్టి బాలికల ఉన్నత చదువులకు బాటలు వేసేందుకు 2005లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి బాలికా సంరక్షణ పథకం (జీసీపీఎస్) ప్రవేశపెట్టారు. ఒకే ఆడ పిల్ల తో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి రూ.లక్ష, ఇద్దరు ఆడ పిల్లలతో కు.ని. ఆపరేషన్ చేయించుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున బాండ్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకాన్ని స్ఫూర్తిగా తీసుకుని కొన్ని మార్పులు, చేర్పులతో 2013 మే 1 నుంచి అప్పటి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం 'బంగారు తల్లి' బాలికాభ్యుదయ సాధికార చట్టాన్ని అమలులోకి తెచ్చింది. పాప జనన ధ్రువీకరణ పత్రం, తల్లి ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్ తదితర వివరాలతో దరఖాస్తు చేసుకుంటే డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో అర్హులైన వారిని ఎంపిక చేసేవారు. పుట్టిన వెంటనే తొలి విడతగా రూ.2,500, మొదటి రెండేళ్ల ఇమ్యునైజేషన్, వైద్య సేవల కోసం ఏడాదికి రూ.2,200 చొప్పున, 3, 4, 5 సంవత్సరాల్లో పౌష్టికాహారం నిమిత్తం ఏడాదికి రూ.1,500 చొప్పున, విద్యాభ్యాసం నిమిత్తం 1 నుంచి 5వ తరగతి వరకు ఏడాదికి రూ.2,000 చొప్పున, 6, 7, 8 తరగతుల్లో ఏడాదికి రూ.2,500 చొప్పున బ్యాంకు ఖాతాకు జమ చేయాలని ఆ ప్రభుత్వం నిర్ణయించింది. 9, 10 తరగతుల్లో ఏడాదికి రూ.3,000 చొప్పున, ఇంటర్‌లో ఏడాదికి రూ.3,500 చొప్పున, డిగ్రీలో ఏడాదికి రూ.4,000 చొప్పున చెల్లించడంతోపాటు డిగ్రీ పూర్తయిన తర్వాత రూ.లక్ష, ఇంటర్‌తో చదువు నిలిపివేస్తే రూ.50 వేలు జమ చేయాలని సంకల్పించింది.

నీరుగార్చిన సర్కారు

గత ఏడాది ఏప్రిల్ నెల నుంచి బంగారు తల్లి పథకానికి సంబంధించి ఆన్‌లైన్‌ను చంద్రబాబు సర్కారు నిలుపుదల చేసింది. అప్పటికి జిల్లాలోని అర్బన్ ఏరియాల్లో 8 వేల దరఖాస్తులు ఆన్‌లైన్ కాగా వీటిలో కేవలం 1,600 మందికి తొలి విడత సాయం అందింది. అలాగే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి సుమారు 25 వేల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయగా కొద్దిమందికి మాత్రమే సాయం అందింది. తాజాగా ఈ పథకాన్ని మొత్తం ఆన్‌లైన్ నుంచి ప్రభుత్వం తొలగించడంతో లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అయితే, తర్వాత ఈ కార్యక్రమాన్ని టీడీపీ సర్కారు 'మహాలక్ష్మి పథకం'గా మార్చినా.. ఇంతవరకు పేదలకు లబ్ధి చేకూరలేదు. జిల్లాలో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా మహాలక్ష్మి పథకం అమలుకు సంబంధించిన ఉత్తర్వులేమీ లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఎన్నికల హామీకి చిత్తశుద్ధితో కట్టుబడి, బాలికా సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేద వర్గాల వారు కోరుతున్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని గేదెల కాపరి మృతి

బొల్లాపల్లి : ద్విచక్ర వాహనం ఢీకొని గేదెల కాపరి మృతి చెందిన సంఘటన మండలంలోని రెడ్డిపాలెం పంచాయతీ శివారు లాలీపురం తండా బ్రిడ్జి వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. లాలీపురం తండాకు చెందిన సాకి గురవమ్మ(70) గేదెల్ని తోలుకొని తిరిగి వస్తుండగా.. పాపాయపాలెం నుంచి కారంపూడి వైపు వెళుతున్న బైక్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు భర్త, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎం.వి. చరణ్ తెలిపారు.

హత్య కేసులో భార్యాభర్తల అరెస్టు


మాట్లాడుతున్న రూరల్ సీఐ శివశంకర్, ఎస్‌ఐ లోకేశ్వరరావు. వెనుక అరెస్టు చేసిన భార్యాభర్తలు

మాచర్ల రూరల్ : వివాహితను వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిని రోకలిబండతో తలపై కొట్టి హత్య చేసిన సంఘటనలో నిందితుల్ని అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ అనుముల శివశంకర్ తెలిపారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని గన్నవరం గ్రామంలో ఈనెల 17న అర్ధ రాత్రి దుర్గి దుర్గయ్య ఇంటిలోకి ప్రవేశించి నిద్రిస్తున్న ఆయన భార్య నాసరమ్మపై అదే గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకటస్వామి (42) లైంగిక వేధింపులకు ప్రయత్నించాడు. దీంతో భర్త దుర్గయ్య అడ్డుకునే ప్రయత్నంలో ఇద్దరికీ పెనుగులాట చోటు చేసుకుంది. దుర్గయ్య అందుబాటులో ఉన్న రోకలిబండ తీసుకొని తలపై కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. అనంతరం వెంకటస్వామి మెడకు దుర్గయ్య, అతని భార్య నాసరమ్మలు లుంగీతో ఉచ్చు బిగించి హత్య చేశారు. హతుడి కుటుంబ సభ్యుడు కొవ్వూరి కృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, నిందితులు ఇద్దరూ వీఆర్వో బాలయ్య ఎదుట లొంగిపోయారు. ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ పేర్కొన్నారు. సమావేశంలో రూరల్ ఎస్‌ఐ లోకేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ వేధిస్తున్నారని ధర్నా

నిరాహార దీక్షలో చిరు వ్యాపారి కుటుంబం


నిరాహార దీక్షలో లక్ష్మణరావు, భార్య, కుమార్తెలు

తెనాలి రూరల్ : సిబ్బందిని అడ్డం పెట్టుకుని మున్సిపల్ చైర్మన్ తమను వేధింపులకు గురి చేస్తున్నాడంటూ ఓ కుటుంబం పట్టణంలో బుధవారం నిరాహార దీక్షకు దిగింది. తెనాలి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బోస్ రోడ్డులో ఆర్య వైశ్య విద్యానిధికి చెందిన దుకాణ సముదాయం ఉంది. ఇక్కడ పట్టణ సాలిపేట భిక్షావతి బజార్‌కు చెందిన దేసు లక్ష్మణరావు గతంలో టిఫిన్ బండి నిర్వహించేవాడు. తర్వాత ఏడాదిన్నర కిందట రూ. రెండు లక్షలు అడ్వాన్స్ కింద చెల్లించి కాంప్లెక్స్‌లో షాపును తీసుకున్నాడు. నెలకు రూ. 9 వేల అద్దె చెల్లిస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని ఖాళీ చేయాలంటూ ఆర్యవైశ్య విద్యానిధి గౌరవాధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పెండేల వెంకట్రావు వేధిస్తున్నాడని లక్ష్మణరావు కుటుంబ సభ్యులతో ఆందోళనకు దిగారు. ఓ టీడీపీ నేతకు ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయమై చైర్మన్ మాట్లాడుతూ విషయం కోర్టు పరిధిలో ఉందని, తనపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

అక్రమ రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోండి

ఈపూరు : కొండ్రముట్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నం.915–1లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులతో కలసి కొచ్చర్ల తండావాసులు బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న తమపై తిరిగి కేసులు పెడుతున్నారని వాపోయారు. కొందరు దొంగ పట్టాలు పుట్టించి అక్రమంగా రిజిస్టర్ కూడా చేయించుకున్నారని, తమపై పెడుతున్న కేసుల్ని తీసి వేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి మారుతీ వర ప్రసాద్, మంజు నాయక్, బాబు నాయక్ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్

చిలకలూరిపేట టౌన్ : అగ్రి గోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో బాధితులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. వందలాది మంది ఖాతాదారులు, ఏజెంట్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న చిలకలూరిపేటలో చైతన్యయాత్ర నిర్వహించనున్నామని, ఏజెంట్లు, ఖాతా దారులు పెద్దఎత్తున పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నేతలు మోహన్, సుబ్బాయమ్మ, వరహాలు, నిర్మల, మంత్రు నాయక్, సుభానీ పాల్గొన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్‌కు కన్నీటి వీడ్కోలు


కానిస్టేబుల్ భార్యాపిల్లల్ని ఓదారుస్తున్న జిల్లా రూరల్ ఎస్పీ అప్పలనాయుడు


అంత్యక్రియల్లో పాల్గొన్న రిజర్వ్‌డ్ పోలీసులు, ఎస్‌ఐలు శివాంజనేయులు, శ్రీనివాసరావు

- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- కుటుంబ సభ్యుల్ని ఓదార్చిన రూరల్ ఎస్పీ

వినుకొండ టౌన్ : ఏఆర్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావుకు పోలీసులు నివాళి అర్పించారు. పోలీస్ కుటుంబం ఒక సభ్యుడ్ని కోల్పోయిందని జిల్లా రూరల్ ఎస్పీ అప్పలనాయుడు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ ముద్దపాటి ఉమామహేశ్వరరావు ఆకస్మికంగా మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే. అత్యక్రియలు స్థానిక తిమ్మాయిపాలెం రోడ్డులోని హిందూ శ్మశానవాటికలో పోలీసు లాంఛనాలతో బుధవారం నిర్వహించారు. ఇసుక వాగు బజారులోని రైస్‌మిల్లు వద్ద నుంచి ఆయన అంతిమయాత్ర శ్మశాన


మృతుడు ఉమామహేశ్వరరావు

వాటిక వరకు నడిచింది. భౌతిక కాయానికి ఎస్పీ సెల్యూట్ చేశారు. మృతుని భార్య సునీత, కుమార్తె షణ్ముఖ ప్రియ, కుమారుడు సాయి, తండ్రి బ్రహ్మం, తల్లి వెంకట నారాయణలకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ఓదార్చినిచ్చారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 37 సంవత్సరాల వయస్సులోనే ఉమామహేశ్వరరావు గుండెపోటుకు గురికావడం బాధాకరమని చెప్పారు. కార్యక్రమంలో డీఎస్పీ కె. నాగేశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, పట్టణ సీఐ జి. శ్రీనివాసరావు, ఎస్‌ఐలు శివాంజనేయులు, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కాలం కాంతి కంటే వేగంగా పరిగెడుతుంటే.. టెక్నాలజీ డే టూ డే అప్‌డేట్ అవుతుంటే.. అప్పటిదాకా డామినేట్ చేసినవి కొన్ని కాలచక్రంలో మరుగునపడతాయి. ఇంకొన్ని కరిగిపోతాయి. అలాంటి జ్ఞాపక చక్రం మనముందు మెదిలినప్పుడు ప్రతి ఒక్కరికీ గుంటూరు మాయాబజార్ కళ్ల ముందు తప్పక మెదులుతుంది. పాత కాలం నాటి బైకులే కాదు.. కార్ల అన్ని రకాల విడిభాగాలు ఇక్కడ కోకొల్లలు. అంతేకాదు.. క్షణాల్లో ఏ బైకునైనా రిపేరు చేస్తారు కాబట్టి దీన్ని మాయా బజార్ అంటారు.


మాయాబజార్ ఇదే..

పాతగుంటూరు (గుంటూరు పశ్చిమ) : పాత వాహనాలు, స్పేర్ పార్టులు కావాలంటే మనకు వెంటనే గుర్తొచ్చేది గుంటూరు నగరంలోని లాల్‌బహదూర్ మార్కెట్. దీన్నే మాయాబజార్ అని కూడా అంటారు. ఈ పాత వస్తువుల వ్యాపారాన్ని ఆసరాగా చేసుకుని ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని వందల కుటుంబాలు జీవిస్తున్నాయి. కొత్తపేట పరిధిలోని మాయబజార్‌లో సుమారు 60ఏళ్ల కిందట ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి, ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సందర్శించారు. నిరుపేదలు జీవించేందుకు ఈ ప్రాంతాన్ని వారికి కేటాయించారని వ్యాపారులు చెబుతున్నారు. అప్పటి నుంచి దీనికి లాల్‌బహదూర్ మార్కెట్‌గా పేరు పెట్టారు. ఏదో మాయ చేసినట్టుగా.. ఎటువంటి బైక్‌ను అయినా నిమిషాల్లో రిపేర్ చేసి ఇస్తారు కాబట్టి.. ఈ ప్రాంతానికి మొదట్లో మాయాబజార్ అని పేరొచ్చింది.

ఎంతోమందికి జీవనోపాధి

ఆరు దశాబ్దాలుగా ఇక్కడ పాత వాహనాలు, వాహనాల విడి భాగాలు అమ్మే వ్యాపారం జరుగుతోంది. ఈ మార్కెట్‌లో వాహనాలకు సంబంధించి లేని వస్తువు అంటూ ఏది ఉండదు. పాత టూ, త్రీ, ఫోర్ వీలర్‌కు సంబంధించిన పాత వస్తువులను విక్రయించే సుమారు వందకుపైగా దుకాణాలు ఇక్కడ ఉన్నాయి. హెడ్ రిపేర్, క్రాంక్ రిపేర్ చేసే 25 దుకాణాలు ఉన్నాయి. పాత టైర్లు అమ్మే 50కి పైగా దుకాణాలు ఉన్నాయి. ప్రత్యక్షంగా వెయ్యిమంది వరకూ దీనిపై ఆధారపడి జీవిస్తుంటే, పరోక్షంగా నగరంలోని సుమారు 3వేల నుంచి 4వేల మంది మెకానిక్‌లు కుటుంబాలతో బతుకుతున్నారు. గుంటూరు నగరమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మెకానిక్‌లు, వినియోగదారులు ఇక్కడకు వచ్చి సెకండ్‌హ్యాండ్ వస్తువులను కొంటారు.

వసతులు శూన్యం

నగరపాలక సంస్థ, ఎమ్మెల్యే నిధి, దుకాణదారుల ఆధ్వర్యంలో 1999వ సంవత్సరంలో లాల్‌బహదూర్ మార్కెట్‌లో 88 గదులతో నూతన కాంప్లెక్స్ ఏర్పాటైంది. అప్పటినుంచి నగరపాలక సంస్థకు అద్దె రూపంలో ఆదాయం సమకూరుతున్నా, మౌలిక వసతులు(మరుగుదొడ్లు, నీటి వసతి) కల్పించకపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. అద్దె చెల్లింపులు సక్రమంగా చెల్లిస్తున్నా వసతులు కల్పించట్లేదు. ఈ మార్కెట్‌లో ఒకరిద్దరు తప్ప అంతా మైనారిటీలే ఉన్నారు. వారసత్వంగా ఈ వృత్తినే కొనసాగిస్తున్నారు. వీరిలో కొందరు టూ, త్రీ వీలర్‌కు చెందిన పాత సామగ్రి విక్రయిస్తుంటే, మరికొందరు నాలుగు చక్రాల వాహనాల వ్యాపారం చేస్తున్నారు. వీరిలో అధికశాతంలో నిరక్షరాస్యులే. తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందడంలేదని వ్యాపారులు చెబుతున్నారు. మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

వేలంలో పాడుకుంటారు

ఆర్టీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లలో ద్విచక్ర వాహనాల ఆక్షన్ పెట్టినపుడు వ్యాపారులంతా కలిసి పాటపాడి దక్కించుకుంటారు. వాటిలో పనికొచ్చే వాహనాలను మార్కెట్‌లో అమ్ముతారు. కొన్నింటిలో పనికొచ్చే పార్టులు తీసి వాటిని సెకండ్ హ్యాండ్ వస్తువులుగా అమ్ముతారు. చేతక్, బాక్సర్, సుజుకి, యమహా, ఎన్‌ఫీల్డ్ బులెట్, రాజ్‌దూత్, కవాస్కి వంటి వాహనాలకు కూడా ఇక్కడ సెకండ్ హ్యాండ్ వస్తువులు దొరుకుతాయి.


మాయాబజార్‌లో కుప్పలుగా పోసిన పాత బైకులు, కార్లు







కష్టపడితేనే జీవనం

ఉదయం నుంచి సాయంత్రం వరకూ పాత వాహనాలను పగలగొట్టి విడిభాగాలను బయటికి తెస్తేనే మాకు జీవనోపాధి. దశాబ్దకాలంగా ఈ ప్రాంతంలో పనిచేసి జీవిస్తున్నా.

– షేక్ అలీమ్, కార్మికుడు



ఆదరణ ఉంది

50ఏళ్లుగా ఈ వ్యాపారం చేస్తున్నా. బేరింగ్‌ల కోసం ఇతర రాష్ట్రాల నుంచి మెకానిక్‌లు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. వాహనాల స్పేర్ పార్టులకు ఇప్పటికీ గిరాకీ ఉంది. అందుకే దీన్నే నమ్ముకుని జీవిస్తున్నాం. వసతులు కల్పిస్తే బాగుంటుంది.

– మిర్జా హిదాయితుల్లా, ఓల్డ్ బేరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు



వసతులు కల్పించండి

మార్కెట్‌లో వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. మరుగదొడ్లు, నీటి వసతి లేకపోవడంతో అసౌకర్యానికి గురవుతున్నాం. వెంటనే వసతులను కల్పించాలని కోరుతున్నా.

– రజాక్. వ్యాపారి



పదం పలికితే పరవశం
భారతీయ కళలకు
మొట్టమొదటి అమ
శ్రీమద్భగవద్గీత, స
నాట్యశాస్త్రం అధ్య
వచ్చిన ఆమె 'సాక్షి'

రస రమ్యం

సాక్షి : నాట్యం ఏ వయస్సు
సౌమ్య : నా ఐదో ఏటనే.
యజ్ఞనారాయణశర్మ, నా
టరామశర్మ నాట్యం చేయ
పాడుకుంటూ, అడుగులు
నాన్నగారు నాకు ఆ వయ
ప్రారంభించారట.
సాక్షి: కూచిపూడికి సంబం
కోర్సులు చేశారా?
సౌమ్య : కూచిపూడిలో ఎ
లోని గంధర్వ మహావిద్యా
బీబీఎం పూర్తయ్యాక ఎం
యూనివర్సిటీ ఆఫ్ గ్లోబల్
'గౌరవ డాక్టరేట్' ప్రదాన
దనంపై పీహెచ్‌డీ చేయాల
సాక్షి : నాన్నగారితో కలిసి
కల్పనలు ఏమైనా ఉన్నాయ
సౌమ్య : కూచిపూడిలో య
భారతి, అమరావతి నృత్య
కలిసి పనిచేశాను.





పర్యావరణ హితమే సర్వమత సారమని నిరూపించారు ఆ ముస్లిం విద్యార్థులు. జీఈవీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో బుధవారం మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఈవీ ప్రాజెక్టు అధినేత వీరమాచనేని రంగప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. కెమికల్స్‌తో చేసిన వినాయక విగ్రహాలకు బదులుగా మట్టితో చేసిన వినాయక ప్రతిమలనే ఉపయోగించాలని, అందుకోసమే తాము యూత్ ఫర్ సేవ సంస్థ సహకారంతో ఈనెల 25 తేదీ వరకూ ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకూ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తామన్నారు. పటమట సూర్య విద్యానికేతన్‌లోని ముస్లిం విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అటుగా వెళ్లేవారికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు.

– మొగల్రాజపురం (విజయవాడ తూర్పు)

సబ్‌కా మాలిక్ ఏకో హై

...ం, పాదం కదిలితే అద్భుతం. ప్రపంచవ్యాప్తంగా వేదికలెన్నో వరించి తరించిన పరవశాల అద్భుతం పేరే భాగవతుల సౌమ్య. ... సుసంపన్నమైన చిరునామాగా, చిరకాలంగా వర్ధిల్లుతున్న ఈమె 'భాగవతుల' వంశంలో నాట్యానికి అంకితమైన ...మ్మాయి. తండ్రి భాగవతుల వెంకటరామశర్మ దగ్గర తన ఐదో ఏటనే నాట్యాభ్యాసం ప్రారంభించింది. మహిషాసురమర్దిని, ...రస్వతిపూజ వంటి విలక్షణ అంశాలను అక్కున చేర్చుకుంది. నర్తిస్తూ, బోధిస్తూ, తండ్రితో కలిసి నృత్య దర్శకత్వం వహిస్తూ, ...యనం చేస్తూ విజయవాడ ఖ్యాతిని ఖండాంతరం చేస్తున్నారు సౌమ్య. ఇటీవల విజయవాడలో ప్రదర్శన ఇచ్చేందుకు ...తో కొద్దిసేపు మాట్లాడారు.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

నాట్యం.. సౌమ్యం

Interview



మహిషాసుర మర్దనిగా సౌమ్య

...లో ప్రారంభించారు?
... తాతగారు భాగవతుల ...న్నగారు భాగవతుల వెంక...డం చూసి, నేను కూడా ... వేసేదాన్నట. అది చూసి ...సులోనే నాట్యం నేర్పడం

...ధించి ఏమైనా

...ంఏ, భరతనాట్యంలో పూణె ...లయ నుంచి ఎంఏ చేశాను. ... ఇంగ్లిష్ చదువుకున్నాను. ... పీస్, పాండిచ్చేరి వారు ... చేశారు. కూచిపూడిలో కొత్త ...ని ఉంది.

... చేసిన నృత్య ...మా?

...క్షగానాలు, జోగిని, సమైక్య... రూపకాలకు నాన్నగారితో

సాక్షి : వివాహం కాగానే మహిళలు కుటుంబానికే అంకితమైపోతారు. మీరెలా సమర్థించుకుంటున్నారు?

సౌమ్య : తల్లిదండ్రులతో పాటు మావారు కూడా నన్ను ప్రోత్సహిస్తున్నారు. మాకు ఒక అబ్బాయి. ఒకటో తరగతి చదువుతున్నాడు. ఇంటికి, నాట్యానికి సమప్రాధాన్యత ఇస్తున్నాను.

సాక్షి : నేటితరం నాట్యం పట్ల అంకితభావం కోల్పోతున్నారు. అందుకు కారణం?


సౌమ్య : గతంలో ఉన్న అంకితభావం ఈరోజుల్లో లేదు. ప్రస్తుతం ఉన్న విద్యావిధానం కూడా ఇందుకు కొంత కారణం. తల్లిదండ్రులు కళలకు ద్వితీయ ప్రాధాన్యత ఇస్తున్నారు. గురువులకు గౌరవ మర్యాదలు ఇవ్వడం కూడా తగ్గిపోయింది. నాలుగైదు అంశాలకే ప్రదర్శనలు ఇవ్వాలనుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా నాట్యాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెడితే విద్యార్థులకు నాట్యంపై శ్రద్ధ కలిగే అవకాశం ఉండొచ్చు.

సాక్షి : మీ నాట్య ప్రయాణం గురించి..

సౌమ్య : ఇప్పటివరకు దేశవిదేశాల్లో నాలుగైదువేల ప్రదర్శనలిచ్చాను. 'కళామండపం'లో విజిటింగ్ టీచర్‌గా వెళ్తుంటాను. మైసూరు దసరా ఉత్సవాల్లో, తంజావూరు బృహదీశ్వరాలయం, దుబాయ్ షాపింగ్‌మాల్‌లో నాట్యం చేయడం ఒక మధురానుభూతి. అన్నిచోట్లా నాట్యం చేస్తూ వివరిస్తాను. సమైక్యాంధ్రప్రదేశ్ నిర్వహించిన కూచిపూడి యక్షగాన పోటీల్లో పాల్గొన్న మొత్తం 30 బృందాల్లో ప్రథమస్థానంలో నిలిచాం. ఢిల్లీ స్కూల్‌లో మూడురోజుల పాటు కూచిపూడి ప్రాధాన్యాన్ని వివరించాను. 'సరస్వతి' నృత్యరూపకం విజయవాడలో మొదటిసారి ప్రదర్శించాను.

సాక్షి : కూచిపూడిలో వింత పోకడలు కనిపిస్తున్నాయి? సంప్రదాయ నాట్యం అవుతుందా?

సౌమ్య : కూచిపూడితో ఫ్యూజన్, ఫీట్లు చేయకూడదు. డ్యాన్స్ డ్రెస్ వేసుకుని.. సినిమా పాటలకు నర్తించడం, కేన్ రింగులు, కుండలు, మేకులు, గాజు పెంకులపై నాట్యం చేసి కరతాళ ధ్వనులు అందుకుంటూ అదే కూచిపూడి అంటుంటే బాధగా అనిపిస్తుంది. కూచిపూడి జతులను విలక్షణంగా ప్రదర్శించినా కొత్తదనమే అవుతుంది కదా. 'తరంగం' నర్తించేటప్పుడు తలపై చెంబు కూడా ఉండకూడదన్నారు డాక్టర్ వెంపటి చినసత్యం గారు. పళ్లెం మీద కేవలం ఒక్క నిమిషం మాత్రమే నాట్యం చేయాలన్నారు.



ఏయే అంశాలు ఇష్టపడతారు?

స్త్రీశక్తికి నిదర్శనమైన 'మహిషాసురమర్దని', 'ఇదిగో విశ్వమోహిని' లో మోహిని చాలా ఇష్టం. శ్రీమద్భగవద్గీత, రామాయణం, వివేకానంద, అన్నమయ్య ఎన్ని చేసినా నాకు 'కృష్ణుడు' అంటే విపరీతమైన భక్తి. శ్రీమద్భగవద్గీతలో కృష్ణ వేషధారణకు 'స్వర్ణసిద్ధేంద్రయోగి' ప్రప్రథమ పురస్కారం అందుకున్నాను.

AUTO MOBILE



VEHICLE FOR SALE

■2004మోడల్ 17సీటర్ 407NA/27బస్సు, 2005 మోడల్ 24సీటర్ 407 NA/31 బస్సు మరియు 2012 మోడల్ 7 సీటర్ మహీంద్ర మాక్సిమో మినీ వ్యాన్ అమ్మకమునకు కలవు. ✆0863-2222970, 92487 52261 [G-1004]

EDUCATION



■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటీ శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-597341]

■పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్స్ జరుగుచున్నవి. last date: 15-09-2017. కోర్సులు: Health Assistant, DMLT, DRGA, DANS Genious కాలేజీ, గుంటూరు✆8142699552 [G-617268]

■డైరెక్ట్:10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597388]

■**Inter/ Degree One Sitting Direct** 10th, BE, B.Tech, MCA, MBA, B.Ed, M.Ed, BA, B.Com, Diploma & PG. Cont: 97004 86485 [G-597296]

■సెప్టెంబరు 3న జరిగే ఒకే సం॥/2 1/2 సం॥ల లో B.Sc, B.Com, B.Tech, MBA, D.Ed (16-18), ఇంటర్, Xలను పాస్ గ్యారంటీతో పొందుటకు 28-8-17లోగా సంప్ర॥ 93464 46079 [G-597457]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-408]

REALESTATE



PLOT FOR SALE

■**చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km,** NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-617312]

■శ్రీ శుభోదయ ఎస్టేట్స్ వారి GMC అప్రూవల్ ప్లాట్స్ 6 కి.మీ లోపు పూర్తి వాస్తుపరంగా 150, 200 చ॥గ॥ ఒక నెల కాలవ్యవధిలోపు పాత రేట్లకే అమ్మబడును. ✆ 93948 33394 [G-991]

■ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా, వినుకొండ మునిసిపాలిటీలో గవర్నమెంట్ వారు నిర్ణయించినధరలకే. కేవలం చ.గ. రూ.999 మాత్రమే. త్వరపడండి. ✆7981213624 [G-617302]

■అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

అద్దెకు కావలెను

■**Looking For 8,000Sft Commercial** Space Training Center at Narasaraopet & Chirala ✆ 94934 05931, 98662 76544, 040-40320320 [O-595272]

RENT/ LEASE

■ New 3BHK flat No: 402 in Vaibhav Residency park road SVN Colony.Guntur for rent /lease Ph: 9293408520, 9866436860 [C-860761]

SERVICES



ASTROLOGY

■ముఖం చూచి జ్యోతిష్యంచెప్పబడును. ప్రేమ,పెళ్ళి, ఉద్యోగం,వ్యవసాయం ఎటువంటి సమస్యలకైన పరిష్కారం గ్యారెంటీగా చూపబడును. ఓంకారం కొండ దేవతలజ్యోతిష్యాలయం,గుంటూరు✆7330848744 [G-597381]

BUSINESS OFFER

■7సం॥ నుండి గుంటూరు అరండల్‌పేటలో విజయవంతంగా సాగుతున్న ఆరోగ్యసంస్థ నందు పెట్టుబడిపెట్టి అత్యధిక లాభం ప్రతినెల పొందే అవకాశం అగ్రిమెంట్ కలదు. సం॥98499 89951 [G-597441]

FOR SALE

■**ELGI Make Model E30-8.5** స్క్రూ కంప్రెస్సర్ 2.ETE Make 1000 KVA II KV/433V ట్రాన్స్‌ఫార్మర్ 3. 860KVA స్కోడా జనరేటర్ 4. 8టన్ HMT బాయిలర్ 5. 5టన్ మెరైన్ బాయిలర్ వెంటనే అమ్మకమునకు కలవు. గ్రీన్ లీఫ్ టుబాకో, కాకానిరోడ్, గుంటూరు. ✆9866905725, 9912557299 [G-617314]

■గుంటూరు డోంకరోడ్ మెయిన్‌సెంటర్‌లో మంచిరన్నింగ్‌లో ఉన్న లేడిబ్యూటీపార్లర్ యథతథంగా (సామాగ్రితో) అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9391195176, 9700317933 [G-597454]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-597452]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095615131 [G-617307]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 9908818688 [B-513]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

HEALTH CARE



ఆయుర్వేదం

■జుట్టురాలుట, చుండ్రు, నొప్పులు, వాపులు, పైల్స్, చర్మ, వాత సంబంధ వ్యాధులు, మూర్ఛ, స్త్రీ పురుష వ్యాధులు, ఉన్మాదం మొ॥ ఎక్కడా తగ్గని వ్యాధులకు, మూలికా, నాటు వైద్యంకై సంప్ర ✆ 99636 67848 [B-609456]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

MARRIAGE SERVICES

■ఫ్రెండ్లీ మ్యాట్రీమోనీ : అన్ని కులముల వారికి వివాహసంబంధములు కుదర్చబడును. స్వాతి బాలాజీటవర్స్,HPగ్యాస్ఎదురు,రమేష్ హాస్పిటల్‌దగ్గర,రేపల్లె✆7993294995,7981789545 [G-597399]

WANTED



■రిసెప్షనిస్ట్/ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. డిగ్రీ, కంప్యూటర్, ఇంగ్లీష్, తెలుగు భాషలందు మంచి నాలెడ్జ్, 5సం॥ అనుభవం. గుంటూరు సిటీ లోకల్ వారికి ప్రాధాన్యత. సం॥ ఇండస్ కమ్యూనికేషన్స్, 5/1, అరండల్‌పేట, గుంటూరు. 9849983695 [G-984]

■గుంటూరు అతిథి గృహఫుడ్స్‌లో పిండివంటలు మరియు క్లీనింగ్ చేయుటకు మహిళలు కావలెను. జీతం: రూ.9000/-, సమయం: 8.00AM to 6.00PM (వయస్సు: 45సం॥లోపు వారు) లక్ష్మీపురం, మెయిన్‌రోడ్, HDFC బ్యాంకు ఎదురు. ✆98489 10000, 96187 25496 [G-999]

■మెహర్ టెక్నాలజీస్ నందు పనిచేయటకు కంప్యూటర్ అనుభవంగల లేడిరిసెప్షనిస్ట్, టెక్నికల్ స్టాఫ్ పురుషులు కావలెను. జీతం:6000-9000గుంటూరు.✆8885691188,9963766105 [G-617263]

■పిడుగురాళ్ళ Vodafone Stores నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. జీతం + Incentives 99856 46286, 98850 18834 [G-613639]

■ప్రముఖ స్పోకెన్ ఇంగ్లీషు కోచింగ్ సంస్థ వారి పాంప్‌లేట్స్ పంచుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. చదువు, వయస్సుతో పని లేదు. జీతం+ఉచిత వసతి కల్పించబడును. గుంటూరు. 8639404569 [G-341]

■గుంటూరుసిటీ, నరసరావుపేట, సత్తెనపల్లిలలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, Ex.సర్వీస్‌మెన్స్ కావలెను. అ:10th, ఇంటర్, రూమ్‌ఫ్రీ, సబ్సిడీ మీల్స్, PF,ESI కలదు.✆95020 87373 [G-597438]

■గుంటూరులోని ప్రముఖ **PSR** డిజిటల్ నందు పనిచేయుటకు డిజైనర్, Office Boy (Male), లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సం: 93979 73322, 98482 33854 [G-48]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597439]

■ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి కలిగిన యువతీ/యువకులు కావలెను. జీతం: 8000-10000/-వరకు TA+ ఇన్‌సెంటివ్స్ గుంటూరు. 70979 72927, 97041 52007 [G-597292]

■తెనాలిలోని ప్రముఖ వాటర్ ప్లాంట్ నందు పనిచేయుటకు మైక్రోబయాలజీస్ట్,ఆటోడ్రైవర్స్, డెలివరిబాయ్స్ కావలెను. తెనాలి వారికి ప్రాధాన్యత✆9642139617, 8463939099 [G-597294]

■గుంటూరు అమరావతిరోడ్‌లోనిప్రముఖ షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ గరల్స్ బ్యూటీషియన్స్ & లేడి టైలర్స్ కావలెను✆8142977774,8142977768 [G-617310]

■**Wanted Music Teacher (Full** time/Part time) in English medium school near Mangalagiri. Attractive salary. ✆9866157690, 8498033031 [G-617264]

■ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు బ్యాంక్‌ఎండ్ అభ్యర్థులు కావలెను. జీతం : 8000/- ✆9246485998, 8099976998 [G-617267]

■**Wanted Girls aged 18-24Y to work** as sales girls in UTTAM Jewellers. Q:10th-Degree. Fruit market, Main road, Guntur ✆97003 11201 [G-597437]

■గుంటూరు ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు Lab/X-Ray టెక్నిషియన్స్-2, ఫార్మసిస్ట్స్-2 కావలెను. 7729932555, 0863-2252123 [G-379]

■**10th, ఇంటర్, డిగ్రీ,BTech** చదివి ఖాళీగా ఉంటున్నవారికిఆఫీసులు,షోరూమ్‌లు,షాపింగ్ మాల్స్,LTDకంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్‌కలవు. ఓన్లీ ఆఫీస్‌వర్క్✆9502620535 [G-597392]

■ప్రముఖ ఆయిల్ షాప్ నందు గుమస్తాలు, ఆఫీస్ బాయ్, ముఠావాళ్ళు మరియు ఇన్‌కమ్ టాక్స్, సేల్ టాక్స్, GST నందు అనుభవం గల అకౌంటెంట్, బ్యాడ్జి లైసెన్స్ గల గూడ్స్ అప్పీ ఆటో డ్రైవర్ & ఇంట్లో వంట చేయుటకు ఆడ వంట మనిషి కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. 98480 58158 [G-1900]

■**అర్జంటుగా కావలెను. PVT కంపెనీలలో** కం.ఆపరేటర్స్,సూ.వైజర్స్,అకౌంటెంట్స్,కలెక్షన్,రిసెప్షనిస్ట్,టెలీకాలర్స్,ఎగ్జిక్యూటివ్స్,ఇన్‌ఛార్జెస్,ITIహెల్పర్స్,అ:7-PG✆7993976590 [G-597398]

■Wanted Sales Executives experienced preferred for well renowned company Pioneer Mahindra Showroom ✆8885546828 [G-970]

■**ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్, 2నెలల** కోర్సులు ఉచిత భోజన వసతి. అర్హత: 10 ఆపైన, వయస్సు: 18-30సం॥ సంప్ర॥ 96662 24156, 81258 94085 [G-611919]

■ప్రముఖ ఐరన్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్(Male), లేడి కాషియర్, మార్కెటింగ్ యువకులు, కారు డ్రైవర్లు, 207 డ్రైవర్లు అర్జెంటుగా కావలెను. నల్లపాడురోడ్డు, గుంటూరు. 81254 52525 [G-617262]

■**Wanted Teachers (F) for UKG** classes. The Childrens School, Sangadigunta, Guntur. Cont : ✆7032900575 [G-597433]

■**కనీసం 10,000 జాబ్ కోసం ఎదురు** చూస్తున్నారా! Grow సంస్థ ద్వారా ప్రముఖ కంపెనిలో ఉద్యోగ అవకాశాలు కలవు. సంప్ర॥ 78932 48811, 73375 66650 [G-287]

■ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థలో పని చేయుటకు వయస్సు 35సం॥వారు కావలెను. జీతం: 10వేలు, భోజనం + వసతి కల్పించబడును. 91004 54161 [G-549335]

■తెనాలిలోని ప్రముఖ క్రాంతి డిజిటల్ స్టూడియోలో పనిచేయుటకు ఫొటోషాప్, వర్క్ అనుభవం గల యువతీ, యువకులు కావలెను. బెరాకా చర్చి ఎదురు, ఐతానగర్-సం॥ 90320 45996 [G-609706]

■అభినందన ఎవెన్యూస్(P)Ltd నందు SO, DO, DMగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. జీతం+కమీషన్‌తో అధిక ఆదాయం.ఇంటర్వ్యూ:2-9-17.లక్ష్మీపురం, మెయిన్ రోడ్, HDFC బ్యాంక్ ఎదురు. సం॥ 93476 75141 [G-609705]

■రైతు బిడ్డలకు శుభవార్త! మీ ఊరిలోనే ఉంటూ WHO సర్టిఫైడ్ ఆర్గానిక్స్ గ్రోత్ బూస్టర్స్‌కి ప్రమోటర్స్ కావలెను. వ్యవసాయ ప్రావిణ్యత కల్గిఉండాలి.జీతం8000/-ఆపైన+TA+DA 9491214492 [G-336]

■**AP** రాజధానియైన గుంటూరులో ప్రముఖ కంపెనిలో పనిచేయుటకు యువకులు కావలెను. SC, STలకు డైరెక్ట్ జాయినింగ్ రూం ఫ్రీ+ఫీజు లేదు. సంపాదన 8-10వేలు. Ph: 95535 67832 [G-288]

■బెడ్‌సైడ్ అటెండర్స్/ఆయాలు-జీ : 7 వేలు, కుక్స్-భార్యభర్తలు/ఇద్దరు ఆడవాళ్ళుగాని జీ : 6 వేలు, నర్సు-1 జీ : 8 వేలు. అందరికీ ఫుడ్, అకామిడేషన్, M.V.P. కాలనీ ఓల్డేజ్ హోమ్ ఫోన్ : 92463 73968/70135 17158 [V- 596900]

■ హైదరాబాదు 5 స్టార్ హోటల్ నందు పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీతం: 6 వేలు-10 వేలు. భోజనం+రూం ఫ్రీ. డై॥ జాబ్, నో ఫీజు. సంప్ర: 9440692673 [C-860763]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94943 78611 [B-0061]

■**అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే** పాత రికార్డ్స్ చూసి కొత్త రికార్డ్స్ వ్రాసి నందుకు వారం, వారం అధిక ఆదాయం పొందండి. ✆ 70320 47644. [T-2264]

■ మంగళగిరి, గుంటూరులో 4 సంవత్సరాల అనుభవం 5'8", 10th చదివిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను ఆకర్షణీయమైన జీతం. PF, ESI కలవు. సంప్ర॥ ✆ 94412 39336. [B-599194]

■ Foton Decors (విజయవాడ) సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన 3డి స్టూడియో మ్యాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ (F) కావలెను. టూ వీలర్ తప్పనిసరి ✆ 93464 19999 [B-93]

■ గుంటూరు జిల్లా దాచేపల్లి ఏరియాలో ప్రముఖ సిమెంటు ఫ్యాక్టరీలో గార్డులుగా పనిచేయుటకు డ్రైవర్లు, కం॥ఆ॥ కావలెను. వ॥ 25-40లోపు. ✆ 83746 14105 [B-599196]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

☞ గుంటూరు సిటీ : 97034 67843, 97058 28797, 97030 13015, 92904 02000

☞ రీజినల్ సెంటర్స్ : తెనాలి - 9010223706 ✤ రేపల్లె -9912220356 ✤ బాపట్ల - 95055 07638 ✤ నరసరావుపేట - 97018 34262 ✤ పిడుగురాళ్ల - 9010001840 ✤ మాచర్ల - 97053 46588 ✤ సత్తెనపల్లి - 9951602950 ✤ చిలకలూరిపేట -90102 03704 ✤ వినుకొండ -97054 44152 ✤ పొన్నూరు -9505507638 ✤ మంగళగిరి - 99122 20356

పారిశ్రామిక వాడలో గంజాయి పొగ

యువత మత్తులో చిత్తవుతోంది. పొట్ట చేతపట్టుకుని వచ్చిన కార్మికులు బజారుకంటూ మిల్లులో పర్మిషన్ తీసుకుని వెళ్లి దమ్ము మీద దమ్ము కొడుతున్నారు. భవిష్యత్తు జీవితాన్ని కాలరాసుకుంటూ మైకంలో తేలిపోతున్నారు. మత్తుకు బానిసలుగా మారిపోతున్నారు. దీంతో మండలంలో మత్తు పదార్థాల విక్రయాలు మూడు పువ్వులు.. ఆరు కాయల్లా కొనసాగుతున్నాయి. గుట్కా మొదలు గంజాయి వరకు ఏదైనా మండలంలో అందరికీ అందుబాటులో ఉంటున్నాయంటే ఆశ్చర్యపడక్కర్లేదు.



- మిల్లు కార్మికులకు జోరుగా విక్రయాలు
- మైకంలో తేలుతున్న యువత

యడ్లపాడు:

పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతున్న యడ్లపాడు మండలంలో అనేక భారీ పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో పనిచేసే వారంతా ఇతరా రాష్ట్రాలు, జిల్లాలకు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. మత్తు పదార్థాల విక్రయాలు చేసే వారంతా వీరినే ప్రధాన టార్గెట్ చేసుకుని తమ రహస్య వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో ప్యాకెట్ (3గ్రాములు) రూ.100కు అమ్ముతున్నట్లు సమాచారం. సిగరెట్లలోని పొగాకు చూరను కొంత తొలగించి అందులో గంజాయిని నింపుకొని దమ్ము లాగిస్తున్నారు. సిగరెట్లు అమ్మే బడ్డీకొట్లు, దాబా హోటళ్ల వద్ద వీటి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. మత్తు పదార్థాల్లో ప్రధానంగా గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రతివారం ఠంచన్‌గా కార్మికులకు వేతనాలు అందడం, అదనంగా మిల్లు యాజమాన్యం నుంచి కుటుంబ అవసరాలంటూ అడ్వాన్స్‌లు తీసుకోవడంతో నిత్యం వారిచేతుల్లో నగదు ప్రత్యక్షం అవుతుంటుంది. ఈ విషయాన్ని గమనించిన గంజాయి వ్యాపారులు నూలు పరిశ్రమల్లోని వలస కార్మికులను లక్ష్యంగా ఎంచుకుంటున్నారు. నూలు మిల్లు యాజమాన్యం ఫిర్యాదుతో ఇటీవల వెలుగులోకి వచ్చిన ఈ గంజాయి వినియోగం ఇప్పుడు అంతటా కలకలం సృష్టిస్తోంది. గంజాయి ప్యాకెట్లతో పట్టుబడిన వారిని చూస్తే ప్రధానంగా యువత ఈ మత్తుకు బానిసలు అవుతున్నరన్న విషయం స్పష్టమైంది. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తమ అదుపులో ఉన్న ఒడిశా యువకుల నుంచి ప్యాకెట్లు ఎవరు సరఫరా చేస్తున్నారు, ఎప్పటి నుంచి ఈ వ్యవహారం కొనసాగుతుందన్న విషయాలను లోతుగా విచారణ చేస్తున్నారు. పట్టుబడిన యువకులు స్థానికంగానే తమకు ప్యాకెట్లు లభించాయని చెప్పిన మాట విచారణ చేసేకొద్దీ మారిపోవడంతో పోలీసులు సవాల్‌గా తీసుకుంటున్నారు.

రహస్య వ్యాపారం..

చిలకలూరిపేట పట్టణంలోని రామకృష్ణ థియేటర్ సెంటర్‌లో గంజాయి అమ్మకాలు జోరుగు సాగేవి. ఆ తర్వాత సుభాని నగర్ శివారు ఓగేరు ఒడ్డుకు మకాం మారింది. తరచూ చేస్తున్న పోలీసులు దాడులతో బహిరంగంగా కనిపించపోయినా రహస్యంగా వ్యాపారం జరుగుతుం దని తెలుస్తోంది. అయితే బోయపాలెంకు పట్టణం నుంచే సరఫరా చేస్తున్నారా? మరెక్కడి నుంచైనా వస్తుందా అన్న విషయంపై పోలీసులే ఆరా తీయాల్సి ఉంది.

రెండు నియోజకవర్గాలకు హద్దురేఖ బోయపాలెం

చిలకలూరిపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు అనుసంధానంగా బోయపాలెం గ్రామం ఉంది. హైవే రహదారి అండర్‌పాస్ వంతెన ఇవతలి వైపు యడ్లపాడు మండలం వంకాయలపాడు పంచాయితీ కాగా, అవతలివైపు గ్రామం తుమ్మలపాలెం ప్రత్తిపాడు పంచాయతీ పరిధిలో ఉంది. గ్రామం రెండు ప్రాంతాలకు చెందినది కావడంతో ఇటువంటి పనులు చేసుకునేందుకు వీలుగా ఉంటుంది. ఏ పరిశ్రమలో ఎంతమంది కార్మి కులు ఉన్నారు. వారు వివరాలు పోలీసులకు తెలిపి అందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు పంపిణీ చేసి గ్రామంలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాల్సి ఉం ది. ఇందుకు మిల్లు యాజమాన్యం కూడా తమ పూర్తి సహకారం అందించాల్సి అవసరం ఎంతైనా ఉంది.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బ్రహ్మనాయుడు

ఈపూరు: పేదలకు అండగా ఉండేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని వినుకొండ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని అగ్నిగుండాల గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన దూదేకుల గురుస్వామి, శ్రీను, వీరయ్య, వెంకయ్య, బాలసైదులతోపాటు మరో 15 మంది ముఖ్యకార్యకర్తలు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం బొల్లా మట్లాడుతూ పేదలను రాజశేఖరరెడ్డి ఏవిధంగా ఆదరించేవాడో ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి కూడా అదేవిధంగా పేదలపై మమకారం ఎక్కువ అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి బుచ్చయ్య, గోనుగుంట్ల వెంకటహనుమయ్య, యువజన విభాగం అధ్యక్షులు కుమ్మెత శ్రీనివాసరెడ్డి, కొపెల దేవరాజు, బత్తుల వెంకటేశ్వర్లుయాదవ్, గ్రామపార్టీ అధ్యక్షులు ఓబులశెట్టి చెన్నరావు, పెద్దిరెడ్డి, మహేష్, రామయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దొండపాడు చెరువు అనుకూలంగానే ఉంది



ప్రాజెక్టు రిపోర్టు పరిశీలిస్తున్న ఈపీపీ బృందం

వినుకొండ : పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారంలో భాగంగా మున్సిపల్ అధికారులు దొండపాడు చెరువు నుంచి నీటి తరలింపు ప్రక్రియకు రూ.99 కోట్లతో అంచనాలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. అలాగే రాష్ట్రంలో 42 మున్సిపాలిటీ నుంచి పలు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి అందాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టును ఏర్పరచి మున్సిపాలిటీ నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి నివేదిక రూపొందించమని ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా ఈపీపీ కమిటీ సభ్యులైన రిటైర్డ్ ఎస్‌ఈలు జి.కోటేశ్వరరావు, వి.వెంకటేశ్వరరావు బుధవారం వినుకొండ మంచినీటి పథకాన్ని పరిశీలించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రాజెక్టు రిపోర్టును తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు. వినుకొండ పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారానికి దొండపాడు చెరువు అనుకూలంగానే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ (ఏఐఐబి) సహకారంతో నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈఈ కె. నాగమల్లేశ్వరరావు, డీఈ వెంకయ్య, పబ్లిక్‌హెల్త్ డీఈ రవికుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీరాఖానమ్, వైస్ చైర్మన్ పెండేల శ్రీనివాసరావు, కమిషనర్ రవీంద్ర తదితరులు ఉన్నారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

నరసరావుపేట టౌన్ : చెల్లని చెక్కు అందజేసిన కారణంగా నీటిపారుదల శాఖకు చెందిన ఉద్యోగి వి.మురళీకృష్ణకు ఆర్నెల్లు జైలు శిక్ష విధిస్తూ మొదటి ఏఎంఎం ఎస్‌పీడీ వెన్నెల బుధవారం తీర్పు చెప్పారు. రొంపిచర్ల మండలం విప్పర్లరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఒరికుంట ఓబుల్‌రెడ్డి వద్ద రూ.5 లక్షలను మురళీకృష్ణ తీసుకొని చెక్కు ఇచ్చాడు. చెక్కు బౌన్స్ కావటంతో ఓబుల్‌రెడ్డి కోర్టును ఆశ్రయించాడు. దీనిపై నేరం రుజువుకావటం న్యాయమూర్తి శిక్షను విధించారు.

27న ఏయూ పూర్వ విద్యార్థుల సమావేశం

ఏఎన్‌యూ: ఆంధ్రా విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సమావేశం, అమరావతి చాప్టర్ ఏర్పాటు ప్రక్రియ ఈనెల 27వ తేదీన ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగుతుందని అమరావతి చాప్టర్ తాత్కాలిక కన్వీనర్, ఏఎన్‌యూ అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ ఎం. రామిరెడ్డి తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ఆచార్య జి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అమరావతి చాప్టర్ ఏర్పాటు జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా డీజీపీ నండూరి సాంబశివరావు, ఏఎన్‌యూ వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్, కృష్ణా యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎస్ రామకృష్ణారావు హాజరవుతారన్నారు. గౌరవ అతిథులుగా ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు హాజరవుతారన్నారు.

విదేశాల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శన



నృత్యకారులతో వెంకటేశ్వర్లు, కాజ సుబ్రహ్మణ్యం

పాత గుంటూరు : తుర్క మినిస్తాన్ దేశంలో భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో 71వ స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 24, 25 తేదీల్లో శ్రీసాయి మంజీర కూచిపూడి ఆర్ట్ అకాడమీ సీనియర్ విద్యార్థిని కుమారి అచ్యుత మానస నేతృత్వంలో నాట్యాచార్య కాజే వెంకట సుబ్రమణ్యం నృత్య దర్శకత్వంలో విద్యార్థులు కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు భూసురపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఆగస్టు 24న తుర్కుమినిస్తాన్ రాజధాని అజ్గాబాద్‌లోనూ, 25న తుర్కుమిన్‌బాజీలో నిర్వహించనున్న ప్రదర్శనలలో భాగంగా దేవీవిజయం, యక్షగానం, నారాయణ తీర్థుల తరంగం, స్వచ్ఛ భారత్ నృత్య నాటికలు ప్రదర్శించనున్నట్లు చెప్పారు. నాట్యాచార్యులు కాజే వెంకటసుబ్రమణ్యం, కుమారి అచ్యుత మానస, కుమార సూర్యనారాయణ, శ్రీధరాచారి, వాసు, చక్రపాణి, కార్తీక్, సాయి మంజీర, భావన, శృతి కీర్తి, రూపాదేవి, రాధాసొగంధి, నాగశ్రీప్రవల్లిక్, శ్రీ అచ్యుత రవిచంద్ర పాల్గొంటున్నారని తెలిపారు.

నిబంధనలపై శిక్షణ అభినందనీయం

గుంటూరు ఈస్ట్: సిబ్బందికి సర్వీసు రిజిస్టర్ అమలు, లీవ్‌లపై అమలులో ఉన్న నియమ నిబంధనలు వంటి అంశాలలో ఎప్పటికప్పుడు తగిన శిక్షణ ఇవ్వటం తప్పనిసరి అని విజయవాడ జోన్ ఇంజినీర్ కె.రాజాబాపయ్య చెప్పారు. పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో బుధవారం అధికారులకు, సిబ్బందికి ఏపీ ట్రాన్స్ కో విశ్రాంత జాయింట్ సెక్రటరి కె.ఎస్.శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజాబాపయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగుల సర్వీసు నిబంధనలపై కె.ఎస్.శ్రీనివాస్ గుంటూరులో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం ఉద్యోగులకు ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. ఎస్ఈ జయభారత్‌రావు మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా శ్రీనివాస్ శిక్షణ ఇస్తున్నందుకు అభినందించారు. అనంతరం శ్రీనివాస్‌ను అధికారులు ఘనంగా సత్కరించారు.



శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న సీఈ రాజాబాపయ్య, ఎస్ఈ బి.జయభారత్‌రావు

తపాలా ఉద్యోగుల సమ్మె



అరండల్‌పేట హెడ్ పోస్టాఫీసు ఎదుట ఉద్యోగుల నిరసన

లక్ష్మీపురం (గుంటూరు): నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ (ఎన్ఎఫ్‌పీఈ) పిలుపు మేరకు బుధవారం తపాలా ఉద్యోగులు ఒక రోజు సమ్మె నిర్వహించినట్లు యూనియన్ నాయకులు ఎమ్.రామకృష్ణ తెలిపారు. స్థానిక అరండల్‌పేటలోని హెడ్ పోస్టాఫీసు ఎదురుగా బుధవారం తపాలా ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో ఉన్న గ్రామీణ డాక్ సేవక్‌లకు సంబంధించి కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన సానుకూల సిఫార్సులను వెంటనే అమలు చేయాలని అన్నారు. అన్ని స్థాయిలలో ఖాళీగా ఉన్న సుమారు 50వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తపాలా శాఖ ఉద్యోగులు నినాదాలతో హోరెత్తించారు. గ్రూప్–సి అధ్యక్ష, కార్యదర్శులు జె.రామసుబ్బయ్య, ఎమ్.రామకృష్ణ, పోస్ట్‌మెన్ ఎమ్‌టీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పురుషోత్తమరావు, బుర్రయ్య, జీడీఎస్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్.శ్రీనివాసరావు, సుబ్బారావు, పి–4 సర్కిల్ కార్యదర్శి సాగర్ పాల్గొన్నారు.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలోరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరీ మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అధమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అధమ పరావర్తనం
2) అధమ శోషణం, అధమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అధమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 **2) 3** **3) 1**
4) 2 **5) 5** **6) 4**

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 **8) 5** **9) 4**
10) 2 **11) 2** **12) 2**

(13-15):



13) 1 **14) 3** **15) 2** **16) 5**
17) 4 **18) 3** **19) 2** **20) 1**

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.

22) 1; Only I follows.

23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

గుంటూరు | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే : కత్తి



పొన్నూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పుకుంటూ పాలన సాగిస్తున్నారని నవ్యాంధ్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కత్తి పద్మారావు ఆరోపించారు. స్థానిక అంబేడ్కర్ కాలనీలోని లుంబిని వనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటింటికి మద్యాన్ని సరఫరా చేస్తూ రాష్ట్రంలో బెల్టు షాపులన్నీ ఎత్తివేశానని చంద్రబాబు పెద్ద అబద్ధమాడారన్నారు. ఈ మూడేళ్ళ నుంచి వీధి వీధిలో బెల్టు షాపులు ఉన్న విషయం ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. బీహార్ తదితర రాష్ట్రాలలో మద్యపాన నిషేధం అమలు చేయడం వలన అనేక రంగాల్లో అభివృద్ధి చెందాయని చెప్పారు. గంజాయి సాగు విపరీతంగా పెరిగిందని, మత్తు మందులకు పిల్లలు సైతం అలవాటు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను అవమానిస్తూ మాట్లాడినప్పటికి ఆయనను ఎందుకు బర్తరఫ్ చేయలేదని కత్తి ప్రశ్నించారు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని వెంటనే ప్రకటించడంతో పాటు మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న ఎన్జీ రంగా వర్సిటీ కౌన్సెలింగ్

గుంటూరు రూరల్ : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఎస్సీ ఆనర్స్ వ్యవసాయం, బీఎస్సీ ఆనర్స్ హార్టికల్చర్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ, బీవీఎస్సీ, బీఎఫ్ఎస్సీ కోర్సులకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం కూడా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్జీ రంగా వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ కోర్సుల ద్వారా మంచి భవిష్యత్తును పొందవచ్చన్నారు. అనంతరం కౌన్సెలింగ్ ప్రారంభించి ఏయూ పరిధిలో ఎస్టీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 2,161 నుంచి 13,178 ర్యాంకుల వరకూ, ఫార్మర్ కేటగిరిలో 13,245–20,023 వరకూ, ఎస్సీ ఫార్మర్ కేటగిరిలో 9,509–17,281 వరకూ, ఎస్సీ నాన్ ఫార్మర్‌లో 573–9,019 వరకూ, ఎస్వీయూ పరిధిలో ఎస్టీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 1,787–9,346 వరకూ, ఫార్మర్ 9,560–16,233 వరకూ, ఎస్సీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 928–7,508 వరకూ, ఫార్మర్ కేటగిరిలో 7,664–13,874 వరకూ, అన్ రిజర్వ్‌డ్ నాన్ లోకల్ కేటగిరిలో ఎస్టీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 1,994–7,944 వరకూ, ఫార్మర్ 8,059–14,166, ఎస్సీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 1,751–7,406 వరకూ, ఫార్మర్ కేటగిరిలో 9,632–13,151 ర్యాంకుల వరకూ విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించి సీట్లను కేటాయించారు. ఎస్సీ నాన్ ఫార్మర్ కేటగిరిల్లో 88 మందికి, ఎస్సీ కేటగిరిలో 59 సీట్లను కేటాయించారు. కార్యక్రమంలో ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ డాక్టర్ ఏ శివశంకర్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె గోపాల్, డాక్టర్ ఏ సుజాత, అసోసియేట్ డీన్ డాక్టర్ వైఎస్సార్ విశ్వవిద్యాలయం డాక్టర్ జేవీ రమణ పాల్గొన్నారు.

విద్యార్థులూ.. బలమైన శక్తిగా ఎదగండి

వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్

ఏఎన్‌యూ : వ్యక్తులుగా కాకుండా బలమైన శక్తిగా ఎదగాలని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ సూచించారు. యూనివర్సిటీ డైక్‌మెన్ ఆడిటోరియంలో బుధవారం జరిగిన వ్యక్తిత్వ వికాస నైపుణ్య కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని చెప్పారు. దాన్ని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రపంచం ప్రస్తుతం భారత్ వైపు చూస్తోందని, ఇక్కడ అపారమైన యువ జ్ఞానులు ఉన్నారన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే జ్ఞాన సముపార్జన, ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని సాధించిన వారు మన దేశంలో అధికంగా ఉన్నారని చెప్పారు. యోగి వేమన యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం. ముత్యాలనాయుడు మాట్లాడుతూ దేహానికి కన్ను ఎంత ముఖ్యమో దేశానికి యువత అంత ప్రధానమన్నారు. బీవీ పట్టాభిరామ్ ఏఎన్‌యూ నుంచి స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌లో రెండో పీహెచ్‌డీ పొందడం అభినందనీయమన్నారు. వీసీ ఆచార్య ఏ.రాజేంద్రప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అబ్దుల్ నూర్‌బాషా, రీసెర్చ్ సెల్ కో ఆర్డినేటర్ ఆచార్య కె.రత్న షీలామణి, ఎడ్యుకేషన్ విభాగ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.చెన్నారెడ్డి పాల్గొన్నారు.

దుర్గమ్మ టికెట్ ధర తగ్గింపుపై తర్జనభర్జన



అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే.. అన్నది భక్తుల భావన. అందుకే ఆమె కరుణ పొందేందుకు దుర్గమ్మను దగ్గర నుంచి చూడాలని చాలా మంది భక్తులు కోరుకుంటారు. అయితే, గతంలో వంద రూపాయలు ఉండే అంతరాలయ దర్శనం టికెట్ ధరను రూ.300 కు పెంచేశారు. దీంతో భక్తులు నిరాశకు గురవుతున్నారు. దీన్ని తగ్గించాలని పాలకవర్గం కూడా భావిస్తోంది.

రూ.300 నుంచి రూ.150కు తగ్గించాలని పాలకమండలి పట్టు

ఆదాయం పడిపోతుందని ఆలయ అధికారుల ఆందోళన

ఆర్జిత సేవ టికెట్ల రేటు కూడా తగ్గేనా అనే సందేహాలు

సాక్షి, విజయవాడ : దుర్గమ్మను అంతరాలయం నుంచి దర్శనం చేసుకునేందుకు టికెట్ ధరను రూ.300 నుంచి రూ.150కు తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతరాలయ దర్శనం టికెట్ ధర ఎక్కువగా ఉన్నందున దాన్ని తగ్గించాలని పాలకమండలి పట్టుబడుతోంది. అయితే అది ఇప్పటి వరకు అమలు కాలేదు. ధర తగ్గిస్తే ఆదాయం తగ్గిపోతుందని అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ విషయం దేవస్థానంలో చర్చనీయాంశంగా మారింది.

వచ్చే సమావేశంలో తీర్మానం..

రూ.300 టికెట్ ధర తగ్గించే విషయంలో తొలి సమావేశంలోనే నిర్ణయం తీసుకోవాలని పాలకమండలి భావించింది. అయితే, ఎజెండాలో చేర్చకపోవడంతో దానిపై చర్చించలేదు. ఈసారి సమావేశానికి ముందుగానే పాలకమండలి సభ్యులు టికెట్ ధర తగ్గించే విషయంపై తమ ప్రతిపాదన ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రతిపాదనపై చర్చించి టికెట్ ధర తగ్గిస్తూ తీర్మానం చేసి దాన్ని ప్రభుత్వానికి పంపాలని భావిస్తున్నారు. త్వరలోనే పాలకమండలి సమావేశం ఉంటుందని సభ్యుడు ఒకరు తెలిపారు.

ధర తగ్గిస్తే ఆదాయం పడిపోతుంది..

అంతరాలయం టికెట్ ధర తగ్గిస్తే దేవస్థానం ఆదాయం తగ్గిపోతుందని అధికారులు భావిస్తున్నారు. ఆదాయంలో ఇప్పటికే ఆలయం 7వ స్థానంలో ఉంది. ఇక దేవస్థానం డిపాజిట్లు సైతం తరిగిపోతున్నాయి. అలాగే, అమ్మవారి ఫిక్స్‌డ్ డిపాజిట్లు కూడా హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూ.130 కోట్లు ఉండాల్సిన డిపాజిట్లు ప్రస్తుతం రూ.83 కోట్లకు చేరాయి. అభివృద్ధి పనుల కోసం, స్థల సేకరణ కోసం అమ్మవారి డిపాజిట్లన్నీ ఈసి వినియోగించేశారు. ప్రస్తుతం సిబ్బంది జీతాలు ఇవ్వాలన్నా హుండీల డబ్బుల పైనే ఆధారపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయం పెంచడంపై ఈవో సూర్యకుమారి దృష్టి సారించారు. ఇందులో భాగంగా టికెట్ల ధరలు, ఆర్జిత సేవల ధరలు పెంచేశారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కావాల్సిన నిధుల్ని దాతల నుంచి తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రూ.300 ఉన్న టికెట్ ధరను రూ.150 చేయడమంటే దేవస్థానం ఆదాయాన్ని తగ్గించుకోవడమేననే భావన దుర్గ గుడి అధికారుల్లో వ్యక్తమవుతోంది. అయితే పాలకమండలి పట్టుబడుతున్న నేపథ్యంలో టికెట్ ధర తగ్గించే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు అధికారులు సిద్ధమౌతున్నట్లు సమాచారం. ఆదాయం తగ్గినా భక్తుల సంఖ్య పెరుగుతుందని, ఎక్కువ మంది అంతరాలయ దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని పాలకమండలి భావిస్తోంది.

ఆర్జిత సేవల టికెట్ల ధరలు తగ్గేనా..?

ఆర్జిత సేవల టికెట్ల ధరలు కూడా ఎక్కువగా ఉన్నాయనే భావన భక్తుల నుంచి వ్యక్తమవుతోంది. వస్త్రాలంకరణ సేవకు రూ.25 వేలు, ఖడ్గమాల పూజకు రూ.5,000, స్వర్ణపుష్పార్చన సేవకు రూ.2,500 టికెట్ ధరగా నిర్ణయించారు. ఇంకా ఇతర పూజలకు రూ.1,000 నుంచి రూ.1,500 చొప్పున వసూలు చేస్తున్నారు. వస్త్ర సేవకు రూ.25 వేలు ఉండటంపై భక్తులు పెదవి విరుస్తున్నారు. రూ.5 వేలు చెల్లించి ఖడ్గమాల పూజ టికెట్ తీసుకుంటే అమ్మవారి సన్నిధిలో గంట సేపు కూర్చోవచ్చని, అదే వస్త్ర సేవలో కేవలం పావుగంట మాత్రమే ఉంచుతున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతరాలయ దర్శనం టికెట్ ధర తగ్గించిన తర్వాత ఆర్జిత సేవల టికెట్ల ధరలపైనా పాలకమండలి దృష్టి సారించే అవకాశాలు లేకపోలేదు. అయితే, అమ్మవారి పూజలు సామాన్యులకూ అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు కోరుకుంటున్నారు.

ఇసుక క్వారీలో కృష్ణా జిల్లా జేసీ పరిశీలన

కొల్లూరు (వేమూరు) : పంట భూములకు ముప్పులా పరిణమిస్తున్న పొట్టిదిబ్బ ఇసుక క్వారీని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు బుధవారం పరిశీలించారు. కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం దేవరపల్లి శివారు పొట్టిదిబ్బ వద్ద చేపడుతున్న క్వారీని ఆ జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం ఆదివారం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కృష్ణా జిల్లా జేసీ చంద్రుడు ఆ క్వారీని పరిశీలించేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న రైతులు తమ గోడును విన్నవించుకునేందుకు వెళ్లగా ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలకు అనుమతించిన 3.50 ఎకరాల భూమిలో తవ్వకాలు జరపడం వల్ల వచ్చే నష్టమేమిటంటూ జేసీ వారిని ప్రశ్నించారు. ఆ పొలానికి సంబంధించిన రైతు బాగు పడుతుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారంటూ ఏకపక్షంగా వ్యాఖ్యలు చేశారని గుంటూరు జిల్లా కొల్లిపర మండల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కొంత మంది ప్రయివేటు వ్యక్తులను వెంట తీసుకువచ్చి రైతులపై దురుసు వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే అధికార యంత్రాంగం ఇసుక తవ్వకాలు చేపడుతున్న బినామీలకు మద్దతుగా నిలుస్తున్నట్లుందన్న భావన రైతుల్లో వ్యక్తమవుతోంది. జిల్లా కలెక్టర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన క్వారీని తిరిగి ప్రారంభించేందుకు ప్రయత్నాలు సాగుతున్నట్లు రైతులు అనుమానిస్తున్నారు. ఆర్డీవో, మైనింగ్ ఏడీలను విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా జేసీ విచారణకు వచ్చి రైతుల వివరణ ఆలకించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. తవ్వకాలు కొనసాగితే 1,800 ఎకరాల విస్తీర్ణం ఉన్న పొట్టిదిబ్బలోని పొలాలతోపాటు, సుమారు 400 మంది జనాభా నివసిస్తున్న పొట్టిదిబ్బ లంక గ్రామం వరదలకు కోతకు గురై నదిలో కలిసిపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- ఏకపక్ష ధోరణితో రైతులపై ఆగ్రహం
- ఆవేదన చెందుతున్న అన్నదాతలు





పొట్టిదిబ్బ వద్ద ఇసుక క్వారీని పరిశీలిస్తున్న కృష్ణా జిల్లా జేసీ చంద్రుడు

కేఎల్‌యూలో బళ్లారి రాఘవ జయంతి


తాడేపల్లి రూరల్ (మంగళగిరి) : తాడేపల్లి మండల పరిధిలో వడ్డేశ్వరం గ్రామంలో ఉన్న కేఎల్ యూనివర్సిటీలో బుధవారం ప్రపంచ ప్రఖ్యాత రంగస్థల నటుడు బళ్ళారి రాఘవ 137వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం హాబీ క్లబ్స్‌లోని అభినయ క్లబ్స్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా హాబీ క్లబ్స్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ముదిగొండ జ్యోతి, హాబీ క్లబ్ ప్రొఫెసర్ ఇన్‌చార్జి డాక్టర్ ఆర్.శుభాకరరాజు తదితరులు రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి బళ్ళారి రాఘవ అని కొనియాడారు. అభినయ అధ్యాపకులు వి.గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ బళ్ళారి రాఘవ నట శిక్షణ ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేశారని చెప్పారు. భక్త రామదాసుగా, సారంగధరగా, యముడిగా, హిరణ్యకశిపుడిగా, కీచకుడిగా.. రాఘవ అనేక పాత్రలను జనరంజకంగా పోషించారన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ విద్యార్థులకు బళ్ళారి రాఘవ జీవితచరిత్ర – నాటక రంగానికి ఆయన అందించిన సేవలు అనే అంశంపై పత్ర సమర్పణ పోటీ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాల లోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



గుంటూరు | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

చిక్కుల వలలో చేపపిల్లలు

సిరుల కోసం విసిరిన వల చిక్కుల్లో పడింది. ఒకనాడు ఉజ్వలంగా వెలిగిన చేపల చెరువుల మనుగడ నేడు ప్రశ్నార్థకమవుతోంది. మార్కెట్లో పెరిగిన పోటీ, దళారుల జోక్యం, వనామీ రొయ్యల పెంపకంపై మోజు, కొరవడిన ప్రభుత్వ సహకారం ఇందుకు కారణం. వీటికితోడు సీజనులో వర్షాభావ పరిస్థితులతో నీటికొరత వెన్నాడింది. ఫలితంగా ఒకప్పుడు కోస్తాలోనే ప్రప్రథమంగా గుర్తింపు పొందిన తెనాలి ప్రాంత చేపపిల్లలల ఉత్పత్తి కేంద్రాల మనుగడకు ముప్పు ఏర్పడింది. ఉన్న వనరులను వదులుకోలేక అక్కడక్కడా కొన్ని కేంద్రాలు కొనసాగుతున్నాయి.

- తగ్గిపోతున్న చేపల హేచరీలు
- దళారుల జోక్యం, రొయ్యల మోజు ఫలితం

తెనాలి : జిల్లాలో చేపల హేచరీలకు తెనాలి ప్రాంతం నిలయం. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నన్నపనేని నరసింహారావు 1982లో ఇక్కడ చేప పిల్లల ఉత్పత్తికి శ్రీకారం చుట్టారు. డెల్టా ప్రాంతంలో పంట కాలువలకు నీరు పుష్కలంగా అందుబాటులో ఉండడం ఇందుకు కారణం. ఆశించినట్టుగానే ఇక్కడ చేపపిల్లల ఉత్పత్తి జోరుగా సాగింది. తెనాలితో పాటు నందివెలుగు, సంగం జాగర్లమూడి, కూచిపూడిలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటయ్యాయి. నందివెలుగులో ప్రభుత్వం తరపున మరో కేంద్రం ఆవిర్భవించింది.



గుడ్డు స్పాన్‌గా మారే బావి




బ్రీడరు చేప

పరిశ్రమ స్థాయికి ఎదిగి...

ఆరంభంనుంచీ ఇక్కడ రాగండి, కట్ల, మోసు రకాల చేపల పిల్లలను ఉత్పత్తి చేస్తున్నారు. వీటికి మంచి డిమాండ్ ఏర్పడడంతో రైతులతో పాటు వ్యాపారులూ ఈ రంగంలోకి ప్రవేశించారు. అతిశీఘ్రంగానే కోస్తా ప్రాంతానికే కాకుండా హైదరాబాద్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ, చేపపిల్లల ఉత్పత్తి పరిశ్రమ స్థాయికి ఎదిగింది. దశాబ్దకాలంపైగా లాభాల పంట పండించారు. బ్రీడరు చేపలు పెంచుతూ వాటికి ఓవ ఫ్రీన్ లేదా పిట్యూటరీ గ్లాండ్ ఇంజక్షన్లను నిపుణులుతో చేయిస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా వైద్యనిపుణుడిని కేటాయించుకుంటారు. ఆరు గంటల తర్వాత సగ్గ బియ్యంలాగ ఆడచేప నుంచి గుడ్లు విడుదలవుతాయి. ప్రత్యేక బావుల్లో వీటిని ఉంచితే 72 గంటల్లో స్పాన్ తయారవుతుంది. వీటిని చెరువులోకి మళ్లిస్తారు. మూడు వారాలకు అరంగుళం నుంచి ముప్పాతిక అంగుళం పిల్లగా పెరుగుతుంది. అప్పట్నుంచి క్యాన్లు, ట్రేలలో ఆక్సిజనును నింపి ఎగుమతి చేస్తుంటారు. ప్రస్తుతం నాగపూర్, నెల్లూరు, చెన్నై, కన్యాకుమారి, హైదరాబాద్‌కు పంపుతున్నారు.

ఎగుమతికి సిద్ధమైన చేపపిల్లలు



గోదావరి ఎఫెక్ట్

1995 ప్రాంతంనుంచి గోదావరి జిల్లాలో ఇదొక పరిశ్రమగా విస్తరించింది. అక్కడే చేపల పెంపకం చెరువులు అధికంగా ఉండడంతో స్థానికంగానే అక్కడ ఉత్పత్తి చేసే చేపపిల్లలకు మార్కెట్ ఏర్పడింది. అక్కడ ముందుగానే పంటకాలువలకు నీరు విడుదల చేస్తున్నందున సీజను కూడా అప్పుడే ప్రారంభమవుతూ వస్తోంది. గుడ్డు నుంచి 'స్పాన్' ఏర్పడి చేపపిల్లగా మారి ఎదిగేందుకు ఇక్కడతో పోల్చుకుంటే తక్కువ వ్యవధి పడుతోంది. ఫలితంగా తక్కువ మేతతోనే చేపపిల్లల తయారవుతున్నందున లక్ష కౌంట్ల చేపపిల్లల ధర కూడా ఆ ప్రకారం ఇక్కడితో పోల్చుకుంటే తక్కువ ఉంటోందని చెబుతున్నారు.

దళారుల రంగప్రవేశం

ఈ పోటీతోనే తెనాలి ప్రాంతంలో చేపపిలలకు గిరాకీ తగ్గింది. చెడులోనూ ఒక మంచి ఏమిటంటే గోదావరి జిల్లాల చెరువుల్లో 'జిలేబి'గా వ్యవహరించే చెడు చేప పెరుగుతుంది. చేపపిల్లతో పాటు ఇది కూడా రవాణా అయి, చేపల చెరువుల్లో వేగంగా పెరుగుతుంది. దీనివల్ల అవసరమైన చేప పరిమాణం తగ్గుతుంది. దీనికితోడు తెనాలి ప్రాంతంలో చేపపిల్లల ఉత్పత్తి జూలైలో ఆరంభమై సెప్టెంబరు వరకు కొనసాగడం, డిసెంబరు వరకు అమ్మకాలు జరుగుతుండటం వంటి కారణాల వల్ల కొన్ని చెరువులైనా నిలబడగలిగాయి. గతంలో చేపల పెంపకందార్లు నేరుగా ఈ కేంద్రాల్నుంచి చేపపిల్లలను ఆర్డరిచ్చి కొనుగోలు చేసేవారు. ఇటీవల దళారులు రంగప్రవేశం చేసి, వెయ్యి పిల్లలు రూ.150కి మాట్లాడుకుని, పెంపకందార్లకు రూ.180 చొప్పున రవాణా చేస్తున్నారు. మరోవైపు చేపల పెంపకం తగ్గి వనామీ రొయ్యల సాగు పెరగడం కూడా వ్యాపారంపై ప్రభావం చూపింది. ఇవన్నీ చాలవన్నట్టు వర్షాకాలాల్లో వర్షాభావం నెలకొనడం, పంటకాలువలకు నీటి విడుదల లేకపోవడం కూడా చేపపిల్లల ఉత్పత్తికి అవరోధం కలుగుతూ వస్తోంది.



బ్రీడరు చేపలను చెరువు నుంచి తీస్తున్న కార్మికులు

ఇజ్రాయెల్ ఎంబసీ ప్రతినిధులతో సీఆర్‌డీఏ అధికారుల సమావేశం

విజయవాడ : ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ప్రతినిధి బృందం సభ్యులు సీఆర్‌డీఏ అధికారులను కలిశారు. సీఆర్‌డీఏ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఇజ్రాయెల్ రాజకీయ వ్యవహారాల సలహాదారు, ఫస్ట్ సెక్రటరీ ఆధ్వావిల్ చింక్షి నేతృత్వంలో ప్రతినిధులు సీఆర్‌డీఏ ప్రత్యేక కమిషనర్ వి.రామమనోహరరావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ అధికారులు తమ సంస్థ చేపట్టే కార్యక్రమాలు. నూతన రాజధాని అమరావతి నిర్మాణ విశేషాలు, అమరావతిలో ఇజ్రాయెల్ కంపెనీల పెట్టుబడులకు గల అవకాశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ ప్రత్యేక కమిషనర్ వి.రామమనోహర్ మాట్లాడుతూ రానున్న 35ఏళ్ల కాలానికి అమరావతి 35 మిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మార్పు చేసే దిశలో ఒక బృహత్తర ప్రణాళిక రూపొందించినట్టు వివరించారు. సమావేశంలో ఇజ్రాయెల్ ప్రతినిధులు మంత్రి డిట్టా ప్రోయిం, డాన్ అప్, వెషాల గుజరాజ్, లటాచీ రకేలీ ముల్లా పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి పర్యటనకు అధికారుల కసరత్తు

విజయవాడ : ఈనెల 26వ తేదీన అర్బన్ గృహ నిర్మాణ పథకం శంకుస్థాపన నిమిత్తం జిల్లాకు వస్తున్న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం పోలీసు, రెవెన్యూ అధికారులు కసరత్తు జరిపారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, పోలీసు ఉన్నతాధికారులు సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు ఉపరాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం ప్రత్యేక వాహనంలో వెళతారన్నారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాలు చేపట్టిన విద్యార్థినీ, విద్యార్థులు గ్రామైఖ్య సంఘాలు, విమానాశ్రయం నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు రోడ్డుకు ఇరువైపులా స్వాగతం పలుకుతారన్నారు. సమావేశంలో సిటీ జాయింట్ పోలీసు కమిషనర్ బి.వి. రమణకుమార్, డీసీపీలు క్రాంతి రాణా టాటా, గజారావు భూపాల్, జేసీ గంధం చంద్రుడు, డీఆర్వో వేణుగోపాలరెడి పాల్గొన్నారు.

నదుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమం
- విజయవాడలో సెప్టెంబరు 13న ప్రత్యేక కార్యక్రమం

లబ్బీపేట(విజయవాడ తూర్పు) :

దేశంలో కృశించిపోతున్న నదులను సంరక్షించడానికి ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించినట్టు ఫౌండేషన్ అధికార ప్రతినిధి జోగులాంబ తెలిపారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. స్థానిక మినర్వాగ్రాండ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నదుల పరిరక్షణపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన నదులకు పునరుజ్జీవనం చేసేందుకు నదులకు ఇరుపక్కలా కనీసం ఒక కిలోమీటరు మేర ప్రభుత్వ భూముల్లో అడవులు, వ్యవసాయ భూముల్లో పండ్లతోటలు పెంచే ప్రతిపాదనలు చేస్తున్నట్టు తెలిపారు.

ఈ విధానం వలన సంవత్సరమంతా ఆడవుల్లోని తడినేల మెల్లమెల్లగా నదులలోకి నీరు విడుదల చేయడం వలన వరదలు, మట్టి కోసుకుపోవడం, కరువు వంటి సమస్యలు నివారణ అవుతాయన్నారు. నదుల పరిరక్షణ ఉద్యమంలో భాగంగా సెప్టెంబరు 13న నగరంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జోగులాంబ తెలిపారు. మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా 80009 80009 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా నదుల పరిరక్షణకు ఒక సమగ్ర పాలసీ రూపొందించడానికి కోట్లాది మంది ప్రజల సహకారాన్ని ఈశా ఫౌండేషన్ కోరుతున్నట్టు జోగులాంబ తెలిపారు. ప్రజలందరిలో అవగాహన తేవడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



నదుల సంరక్షణపై మద్దతు కోరుతూ ఫోన్‌నంబరును చూపుతున్న ఈశా ఫౌండేషన్ సభ్యులు

రాష్ట్ర జూనియర్ త్రోబాల్ జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు మాండియా (కర్ణాటక)లోని పీఈఎస్ కళాశాలలలో జరుగనున్న జూనియర్ నేషనల్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్లను త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ.సులోచన బుధవారం విడుదల చేశారు. జట్టు కర్ణాటకకు పయనం కానున్న నేపథ్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఓఎస్‌డీ పి.రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ.సులోచన, సంయుక్త కార్యదర్శి రాము, పీడీ అప్పారావు, డీఎస్‌డీవో బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలుర జట్టులో.. బి.సందీప్, ఎస్కే దుగల్ మీరా, బి.వంశీనాయక్, పి.వంశీ, ఎం.అనీల్‌కుమార్, కె.వెంకట్ సుభాష్‌రెడ్డి, ఎస్.దుర్గారావు, పి.విష్ణువర్ధన్, ఎల్.వాసు, ఎం.చరణ్‌సాయి, ఎం.శ్రీగణేష్, ఆర్.త్రినాథ్, డి.శివసుధీర్, బి.వంశీ, ఎ.అఖిల్ ఎంపికయ్యారు.

బాలికల జట్టులో.. ఇ.సౌమ్య, పి.శైలజ, ఆర్.సుప్రియ, ఎస్.సునీత, ఎ.పూజిత, ఇ.మౌనిక, డి.నీలిమ, ఎన్.నానిక, జి.మాధురి, సీహెచ్.నవ్య, ఆర్.తులజీ, జె.వందన, ఆర్.సుప్రియయ, బి. మానవి, పూర్ణభవాని ఎంపికయ్యారు.



రాష్ట్ర జూనియర్ త్రోబాల్ జట్లతో శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ, ఇ.సులోచన తదితరులు

పాడికి పచ్చిమేతే కదా ప్రధానం

ముప్పాళ్ళ : గ్రామాల్లో వ్యవసాయం తర్వాత అంతటి ప్రాధాన్యత పాడిపోషణే. కరువు పరిస్థితుల్లో కూడా పాడిపోషణే రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తుంది. ప్రస్తుతం వర్షాకాలంలో పాడిపశువులున్న ప్రతి రైతు పచ్చిమేతను సాగు చేసుకోవాలి. ముందుగా పాడిపశువుల సంరక్షణకు, ఆరోగ్యంగా ఉండడానికి ,పాల దిగుబడి పెరగడానికి పచ్చిమేత తప్పనిసరిగా రైతులు భావించి తమ పొలంలోనే ఏదో

- పశుపోషకులు గడ్డిసాగుపై దృష్టి సారించాలి
- కాయజాతి పశుగ్రాసం సాగు లాభదాయకం

మూలన 5-10 సెంట్లు సాగు చేసుకుంటే ఏడాది పొడవునా పచ్చిమేతను ఇస్తుందని మాదల పశువైద్యాదికారి వి.శిరీష సూచిస్తున్నారు.పశుగ్రాస ఆవశ్యకత, దాని అవసరత ఏమిటి అనే విషయాన్ని ఆమె వివరిస్తున్నారు.

70 శాతం మేతకే ఖర్చవుతుంది

పాడి, పశుపోషణలో 70 శాతం మేతకే ఖర్చవుతుంది. అందులో ఎక్కువ భాగం దాణా కోసం ఖర్చు చేస్తున్నారు. ఐదారు లీటర్ల పాలిచ్చే పశువుల్ని దాణాతో నిమిత్తం లేకుండా కేవలం పచ్చిమేతతోనే పోషించవచ్చు. పచ్చిమేత వలనే పశువులు ఆరోగ్యంగా ఉంటాయి. సకాలంలో ఎదకు వచ్చి చూడికడతాయి.

పశువుల మేత రుచికరంగా ఉండేలా చూసుకోవాలి



పశువైద్యాధికారి వి.శిరీష

సాగు చేసే పచ్చిమేత పశువులకు రుచికరంగా ఉండాలి. ఎక్కువ మాంసకృత్తులు కలిగి ఉండాలి. పశువులకు ఏ మాత్రం హాని కలిగించకుండా సులభంగా జీర్ణమయ్యేదిగా ఉండాలి. తక్కువ ఎరువుతో ఎక్కువ దిగుబడినిచ్చే పచ్చిగడ్డి రకాలను ఎన్నుకోవాలి.

కాయజాతి పశుగ్రాసం

పశుగ్రాసాల్లో ధాన్యపు జాతికి చెందినవి, కాయజాతికి చెందినవి ఉంటాయి. ధాన్యపు జాతి పశుగ్రాసాలు జొన్నజాతికి చెందినవి.వీటిలో పిండి పదార్థాలు ఎక్కువ. వీటిని ఏక వార్షిక పశుగ్రాసాలు అంటారు. ఎంపీ చారి, జొన్న స్వీట్‌సుడాన్ గడ్డి మొక్కజొన్న,సజ్జ వంటివి ఏక వార్షికాలు.

పచ్చజొన్న

నల్లరేగడి, ఒండ్రు మట్టి నేలలు పచ్చజొన్న సాగుకు అనుకూలం, వీటిలో గింజ, పచ్చిమేత ఇచ్చే సీఎస్వీ-15, సిఎస్‌హెచ్-13, చిత్తజొన్న ఎస్‌వీవీ-84,ఎస్13,14,ఏజే 140,ఎన్‌టీజే-2, సీపీ-6,9, కేఎఫ్ఎస్-27,హెచ్‌సీ-136, పంత్‌చారి-3,5 రకాలున్నాయి. ఈ రకాలు సాగు చేస్తే ఎకరాకు 6-8 కిలోల విత్తనాలు అవసరమవుతాయి. సాళ్ల మధ్య 30 సెంటీమీటర్ల ఎడంగా ఉండే విధంగా విత్తనాలు నాటాలి.ప్రతి ఎకరాకు నత్రజని, భాస్వరం, పొటాష్, ఎరువులు తప్పనిసరిగా అందించాలి. మొదటి కోత 50 శాతం పూత దశలో, తరువాత 45 రోజుల వ్యవధిలో కోయాలి. ఎకరాకు 10 నుంచి 15 టన్నుల దిగుబడి వస్తుంది. జొన్నను చిరుపొట్ట దశ కంటే ముందుగానే పశువులకు మేతగా వేయకూడదు.



చాగంటివారిపాలెంలో సాగు చేసిన గడ్డి

పారాగడ్డి..

రైతులు ఎక్కువుగా ఉపయోగించే రకం ఇది. ఎకరాకు 32 వేల పిలకలు, కాండపు మొక్కలు నాటుకోవాలి. మొక్కలు గానీ, కాండాలు గానీ నాటుకున్న 35 రోజుల తరువాత 20 కిలోల నత్రజని ప్రతి కోత తరువాత వేసుకోవాలి. ప్రతి నాలుగైదు రోజులకొకసారి తడులను అందించాలి.నాటిన 70 రోజులకు మొదటిసారి కోసుకోవచ్చు. ఎకరాకు 40 నుంచి 50 టన్నుల వరకు మంచి దిగుబడిని ఈ గడ్డి ఇస్తుంది. అయితే ఈ గడ్డిని ముదరనివ్వకముందే కోసి పశువులకు వేస్తుంటే బాగా ఇష్టంగా తింటాయి. దీంతో పాల దిగుబడి మంచిగా ఉంటుంది.

జొన్న రకాలు..

జొన్నలో ఎస్ఎస్‌జీ59-3 రకం మూడు కోతలుగా ఎకరానికి 18 టన్నుల పచ్చి మేతను ఇస్తుంది. ఇందులో ఆకు శాతం ఎక్కువగాను, కాండం సన్నగాను ఉంటాయి. కనుక పశువులు తినడానికి ఇష్టపడతాయి. ఇక మొక్కజొన్నను పచ్చిమేతగా వాడితే పాలదిగుబడి పెరుగుతుంది. మొక్కజొన్న సాగు చేయాలకునే రైతులు ముందుగా మెత్తగా సాగుచేయబోయే పొలాన్ని దున్ని గుల్లగా చేయాలి. వరుసల మధ్యలో 30 నుంచి 40 సెంటీమీటర్లు, మొక్కల మధ్య 20 సెంటీమీటర్లు దూరం ఉండేలా విత్తనాలు విత్తుకోవాలి. ఎకరానికి 20-24కేజీల విత్తనాలు సరిపోతాయి. మంచి రకాలు ఎంచుకుంటే సజ్జలో రెండుసార్లు గడ్డిని తీసుకోవచ్చు. ఈ గడ్డి ఎకరానికి 16 నుంచి 20 టన్నుల పచ్చిమేత ఇస్తుంది.

మార్కెట్ యార్డుల్లో సదుపాయాల కల్పనకు కృషి

మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్

పాతగుంటూరు: మార్కెట్ యార్డులో సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లాలోని మార్కెట్ యార్డుల సమావేశానికి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు అధ్యక్షత వహించగా, కమిషనర్ ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యార్డుల్లో నెలకొన్న సమస్యలను చర్చించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని చైర్మన్‌లను కోరారు. ఈ సందర్భంగా గుంటూరు మిర్చియార్డును మోడల్ మార్కెట్ యార్డుగా ప్రకటించారు. ఇనామ్‌లు సెప్టెంబరు 1 నుంచి సమర్థంగా అమలు చేస్తామన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్‌ల ద్వారా తెలుసుకున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్‌లు మాదల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ నరసింహారావు, వేములపల్లి సుబ్బారావు, పి.ఆంజనేయరాజు, మాదిన ఆంజనేయులు, విడదల లక్ష్మీనారాయణ, యాగంటి మల్లికార్జునరావు, షేక్ మొహమ్మద్ యాకూబ్, జొన్నలగడ్డ విజయబాబు, యార్డు కార్యదర్శి ఎం.దివాకర్, వైస్‌చైర్మన్ పొత్తూరు వెంకట్, డైరెక్టర్‌లు బాణావత్ రాజీ, బండ్లమూడి జ్యోతికుమార్, మన్నవ వెంకటేశ్వరరావు, దయారత్నం తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ ఆనందకుమార్‌ను ఘనంగా సన్మానించారు.



మాట్లాడుతున్న కమిషనర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్

పెనుమూడి ఘాట్‌లో మృతదేహాల దహనంపై నిరసన

జాతీయ రహదారిపై గ్రామస్తుల రాస్తారోకో

పెనుమూడి(రేపల్లెరూరల్): పెనుమూడిలో శ్మశానవాటిక సమస్య తీవ్రరూపం దాల్చింది. శ్మశానవాటిక సమస్యను తక్షణం పరిష్కరించాలని పెనుమూడి-పులిగడ్డ వారధి సమీపంలోని జాతీయ రహదారిపై గ్రామస్తులు బైఠాయించి రాస్తారోకో చేశారు. వివరాల్లోకి వెళితే ఘాట్ ఏర్పడిన తరువాత ఘాట్ అభివృద్ధి జరిగింది. దీంతో ఇక్కడ మృతదేహాలు దహనం చేయవద్దని గతంలో గ్రామంలోని కొన్ని వర్గాల వారు తమకు చెప్పారని, అయితే అప్పుడు వద్దన్న వారే ఇప్పుడు ఇక్కడ దహనం చేయడం దారుణమని వాపోయారు. సమీపంలో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఘాట్‌పై మృతదేహాలను ఖననం చేయకుండా చూడాలని పెనుమూడి గ్రామస్తులు పెనుమూడి-పులిగడ్డ వారధి సమీపంలోని జాతీయ రహదారి 216-ఎపై బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి గ్రామస్తులతో ఆందోళన విరమింపజేశారు.



వద్దంటే దాడులు చేస్తున్నారు

పుష్కరఘాట్ సమీపంలో ఎన్నో ఏళ్లుగా నివశిస్తున్నాం. గ్రామంలో మరోవర్గం వారు ఇక్కడ మృతదేహాలకు దహన ప్రక్రియలు చేస్తున్నారు. అదేమని అడిగితే ఆడవారిమని చూడకుండా దాడులకు పాల్పడటం బాధగా ఉంది. అధికారులు ప్రేక్షకపాత్ర వహించడం దారుణం.

–నాగిడి చెంచలక్ష్మి, పెనుమూడి

హ్యూందాయ్ నెక్స్ట్ జెన్ వెర్నా మార్కెట్‌లోకి విడుదల

నగరంపాలెం(గుంటూరు) : ఆటోనగర్‌లోని కుశలవ హ్యూందాయ్ షోరూంలో హ్యూందాయ్ ది నెక్ట్స్ జెన్ వెర్నా (అయిదోతరం) వెర్షన్‌ని బుధవారం హ్యూందాయ్ కంపెనీ డైరక్టర్ చుక్కపల్లి సిద్ధార్థ్, ఏరియా మేనేజరు శుభదీప్ ఘోష్, ఎస్‌బిఐ ఏజీఎం వి.శ్రీనివాస రెడ్డి మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా చుక్కపల్లి సిద్ధార్థ్ మాట్లాడుతూ ది నెక్ట్స్ జెన్ వెర్నా 1.6 లీటరు పెట్రోలు, డీజిల్ ఇంజిన్‌తో ఆకర్షణీయమైన ధరలతో లభ్యమవుతుందన్నారు. ఎక్స్‌షోరూం ధర రూ.7.99 లక్షల నుంచి 12.61 లక్షల మధ్యలో ఉందన్నారు. వెర్నా కొత్త వెర్షన్ ప్రారంభ ధరలు మొదటి 20 వేల వినియోగదారులకు మాత్రమే వర్తిస్తాయన్నారు. అనంతరం కంపెనీ కొత్త ధరలు నిర్ణయిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజరు ఉస్మాన్, సేల్స్ కన్సల్టెన్స్, ఫైనాన్షియర్స్ పాల్గొన్నారు.



వెర్నా కారును మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న చుక్కపల్లి సిద్ధార్థ్, శుభదీప్ ఘోష్, శ్రీనివాసరెడ్డి తదితరులు

ఎలక్ట్రిక్ స్టార్ట్ సీటీ 100 బైక్ విడుదల

నగరంపాలెం(గుంటూరు) : భారతదేశపు నెం.1 ఆటోమొబైల్ తయారీ సంస్థ బజాజ్ ఆటో అత్యంత ప్రజాదరణ పొందిన సీటీ 100 అల్లాయ్‌ను ఎలక్ట్రిక్ స్టార్ట్ ఫీచర్‌తో బుధవారం మార్కెట్‌లోకి విడుదల చేసింది. గుంటూరు కొత్తపేటలోని విజయ లక్ష్మీ బజాజ్ షోరూంలో బజాజ్ సిటీ 100 నూతన మోడల్‌ను టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జుబేర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీటీ 100 అత్యధిక మైలేజ్, అత్యుత్తమ నాణ్యత, అతితక్కువ ధరకే లభిస్తుందన్నారు. ఇప్పుడు దీనికి సరికొత్తగా అమర్చిన సెల్ఫ్‌స్టార్ట్‌తో కస్టమర్లకు అదనపు సౌకర్యం లభిస్తుందన్నారు. షోరూం జీఎం జి.శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త సీటీ 100 ఎలక్ట్రిక్ స్టార్ట్ వలన మార్కెట్ షేర్ మరింత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో షోరూం డైరక్టర్ పోలిశెట్టి సత్యదేవ్ తదితరులు పాల్గొన్నారు.



బజాజ్ సీటీ100 ఎలక్ట్రిక్ స్టార్ట్ బైక్‌ను ఆవిష్కరిస్తున్న జుబేర్ తదితరులు

గణపతి బప్పా మోరియా..





గుంటూరు మార్కెట్ సెంటర్‌లో అమ్మకానికి ఉంచిన వినాయకుడి గొడుగులు ; వినాయకుడి గొడుగులు తయారు చేస్తున్న మహిళలు ; హిందూ కళాశాల వద్ద విక్రయానికి ఉంచిన గణేష్ ప్రతిమలు

వినాయక చవితి ఉత్సవాలకు జిల్లా ముస్తాబైంది. గణేష్ ప్రతిమలను ఉంచేందుకు వాడవాడలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మార్కెట్‌లో సైతం గణపతి ప్రతిమలు అమ్మకానికి ఉంచారు. గుంటూరులోని పలు ప్రాంతాలు వివిధ రకాల గణేష్ ప్రతిమలతో కళకళలాడుతున్నాయి. వినాయక చవితి పూజకు అవసరమయ్యే సామాగ్రిని కూడా అందుబాటులో ఉంచారు.

– పాతగుంటూరు

త్యాగధనుడు టంగుటూరి ప్రకాశం

- జిల్లా కలెక్టర్ కోన శశిధర్
- ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోన శశిధర్

గుంటూరు వెస్ట్ : భారతదేశానికి స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన త్యాగధనుల జీవిత గాధలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు ఎంతో స్ఫూర్తిని పొందవచ్చని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ పేర్కొన్నారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను బుధవారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలుసుకోవాలన్నారు. దీనివల్ల జీవితంలో దేశభక్తితో పాటు చక్కని క్రమశిక్షణను అలవరచుకోవచ్చని చెప్పారు. ప్రకాశం పంతులు 8వ ఏటనే తండ్రిని కోల్పోతే ఆయన తల్లే కష్టపడి చదివించిందన్నారు. ఎన్నో కష్టాలకోర్చి ఉన్నత వ్యక్తిత్వాన్ని, మేధస్సును, పేరు ప్రఖ్యాతులను ప్రకాశం సంపాదించారని తెలిపారు. అలాంటి వ్యక్తి తెలుగువాడు కావడం మనందరికి గర్వకారణమన్నారు. త్వరలోనే నగరంలో ఒక పార్కుకి ఆయన పేరు పెట్టే ప్రతిపాదనను చేస్తామని ప్రకటించారు. మోదుగుల మాట్లాడుతూ 1928లో మద్రాసులో సైమన్ కమిషన్‌ను ఎదిరించి తన గుండెలను ఎదురొడ్డిన మహాధీరుడు ప్రకాశం పంతులు అన్నారు. నిలువెత్తు విలువలకు, త్యాగాలకు ఆయన చక్కని ఉదాహరణ అని తెలిపారు. కృష్ణ నగర్, బ్రాడీపేటల్లోని పార్కులకు ఆయన పేరు పెడితే బాగుంటుందన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పావులూరి శివ రామకృష్ణయ్య తనకు ప్రకాశం పంతులుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారుల దేశభక్తి గీతాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ జేఆర్. పుష్పరాజ్, ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్. రామకృష్ణ, ట్రైనీ కలెక్టర్ స్వాప్నిల్, అర్బన్ ఏఎస్పీ వైటీ. నాయుడు, డీఆర్వో నాగబాబు, ఆర్డీవో బి.శ్రీనివాసరావు, ఆంధ్ర కేసరి విజ్ఞాన వేదిక వ్యవస్థాపక కార్యదర్శి జి.సోమశేఖర్ పాల్గొన్నారు.

30న జిల్లా అథ్లెటిక్స్ పోటీలు

గుంటూరు స్పోర్ట్స్ : ఈనెల 30న బీ.ఆర్. స్టేడియంలో అండర్–10, 12, 14 బాలబాలికల విభాగంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జి.శేషయ్య తెలిపారు. అండర్–10 బాలబాలికల విభాగంలో 50మీ, 100మీ, 150మీ, లాంగ్‌జంప్ విభాగాలలో పోటీలు జరుగుతాయని తెలిపారు. అండర్–12 బాలబాలికల విభాగంలో 60మీ, 100మీ, 200మీ, లాంగ్‌జంప్, 4/50మీ రిలే పరుగు విభాగాలలో, అండర్–14 బాలబాలికల విభాగంలో 100మీ, 200మీ, 400మీ, లాంగ్‌జంప్, షాట్‌పుట్, 4/100మీ రిలే పరుగు పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తిగల క్రీడాకారులు ఎంట్రీలతో 29వ తేది సాయంత్రం 5 గంటలలోపు బీఆర్ స్టేడియంలోని అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

నాగార్జున కొండను సందర్శించిన విదేశీయులు



ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునకొండను బుధవారం పోలెండ్ దేశానికి చెందిన ముగ్గురు పర్యాటకులు సందర్శించారు. వీరు కొండపైనున్న మ్యూజియం, మాన్యుమెంట్స్, సింహళ విహార్, అశ్వమేధ యాగశాలను తిలకించారు. అనంతరం సాగర్ చేరుకొని అనుపు, ఎత్తిపోతలను సందర్శించారు.

– విజయపురి సౌత్ (మాచర్ల)

జిల్లా స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభం



జిల్లా బాక్సింగ్ జట్టుతో అతిథులు

గుంటూరు స్పోర్ట్స్ : జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, ఫెన్సింగ్, టెబుల్ టెన్నిస్ క్రీడాంశాలలో జిల్లా జట్ల ఎంపిక పోటీలు జరిగాయి. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎ.మహేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో రాణిస్తే విజయాలు సాధ్యమవుతాయన్నారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఎంపికైన జిల్లా జట్లను స్కూల్ గేమ్స్ కార్యదర్శి వైవీ. చిరంజీవి ప్రకటించారు. స్కూల్ గేమ్స్ సహాయ కార్యదర్శి ఎంవీ సుబ్బారావు, పురుషోత్తం, కోటేశ్వరరావు, శాయి మాజీ ఖోఖో కోచ్ రావు కిషోర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కొండయ్య, వినయ్, కరీముల్లా, సురేష్, గోపి, నాగేశ్వరరావు, సాంబశివరావు, ఏఎంజీ రాజు, నందకుమార్, శిక్షకులు హనుమంత్, స్టాలిన్, సంగీత బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలల బంద్

గుంటూరు ఎడ్యుకేషన్ :

ప్రైవేట్ పాఠశాలలపై విద్యార్థి సంఘాల ముసుగులో అసాంఘిక శక్తులు దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్స్ బంద్ పాటిస్తున్నట్లు ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్. రాము, ఏపీ అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు పీజేఎన్ ధన్ తెలిపారు. అరండల్‌పేటలోని కెనడీ స్కూల్లో బుధవారం జరిగిన విస్తృత సమావేశంలో వారు మాట్లాడారు.

అసాంఘిక శక్తుల దాడులకు నిరసనగా యాజమాన్యాల పిలుపు

విద్యావంతులుగా ఎదిగి సమాజంలో విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ ప్రభుత్వ గుర్తింపుతో పాఠశాలలను నిర్వహిస్తూ వేలాది మంది ఉపాధ్యాయులకు ఉపాధి చూపుతూ, లక్షలాది మంది పేద, మధ్య తరగతి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతున్న స్కూల్స్ యాజమాన్యాలపై చిన్న, చిన్న కారణాలతో దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న వెయ్యికి పైగా ప్రైవేట్ పాఠశాలలను గురువారం మూసివేసి బంద్ పాటిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల కర్నూలు జిల్లాలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని కుటుంబ కలహాలతో సెలవుల్లో ఆత్మహత్య చేసుకోగా, అందుకు పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డిపై విచక్షణారహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యుల రక్షణ చట్టం మాదిరిగా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల రక్షణ కోసం చట్టం తీసుకురావాలని, లేకుంటే పాఠశాలల మూసివేతే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల ముసుగులో అసాంఘిక శక్తులను కట్టడి చేసే బాధ్యత సంఘాల నాయకులపై ఉందన్నారు. గురువారం చేపడుతున్న బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు సంఘీభావం ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో అపుస్మా గౌరవ సలహాదారుడు తులసి విష్ణుప్రసాద్, కె. శ్రీకాంత్‌బాబు, గౌరవాధ్యక్షుడు సాంబిరెడ్డి, జిల్లా కార్యదర్శి నాయుడు చక్రనాగ్, నగర అధ్యక్షుడు ఎండీ మున్నా, కాటూరి వెంకటేశ్వరరావు, అప్సా జిల్లా కార్యదర్శి సురేష్, సాయిబాబు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

‘సాక్షి’ ఆధ్వర్యంలో భీమవరంలో

క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక



భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/–లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న **CD** అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన **ఫోన్ నంబరు: 9010203717.**

గుంటూరు | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి



కాలం కాంతి కంటే వేగంగా పరిగెడుతుంటే.. టెక్నాలజీ డే టూ డే అప్‌డేట్ అవుతుంటే.. అప్పటిదాకా డామినేట్ చేసినవి కొన్ని కాలచక్రంలో మరుగునపడతాయి. ఇంకొన్ని కరిగిపోతాయి. అలాంటి జ్ఞాపక చక్రం మనముందు మెదిలినప్పుడు ప్రతి ఒక్కరికీ గుంటూరు మాయాబజార్ కళ్ల ముందు తప్పక మెదులుతుంది. పాత కాలం నాటి బైకులే కాదు.. కార్ల అన్ని రకాల విడిభాగాలు ఇక్కడ కోకొల్లలు. అంతేకాదు.. క్షణాల్లో ఏ బైకునైనా రిపేరు చేస్తారు కాబట్టి దీన్ని మాయా బజార్ అంటారు.


మాయాబజార్ ఇదే..

పాతగుంటూరు (గుంటూరు పశ్చిమ) : పాత వాహనాలు, స్పేర్ పార్టులు కావాలంటే మనకు వెంటనే గుర్తొచ్చేది గుంటూరు నగరంలోని లాల్‌బహదూర్ మార్కెట్. దీన్నే మాయాబజార్ అని కూడా అంటారు. ఈ పాత వస్తువుల వ్యాపారాన్ని ఆసరాగా చేసుకుని ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని వందల కుటుంబాలు జీవిస్తున్నాయి. కొత్తపేట పరిధిలోని మాయబజార్‌లో సుమారు 60ఏళ్ల కిందట ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి, ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సందర్శించారు. నిరుపేదలు జీవించేందుకు ఈ ప్రాంతాన్ని వారికి కేటాయించారని వ్యాపారులు చెబుతున్నారు. అప్పటి నుంచి దీనికి లాల్‌బహదూర్ మార్కెట్‌గా పేరు పెట్టారు. ఏదో మాయ చేసినట్టుగా.. ఎటువంటి బైక్‌ను అయినా నిమిషాల్లో రిపేర్ చేసి ఇస్తారు కాబట్టి.. ఈ ప్రాంతానికి మొదట్లో మాయాబజార్ అని పేరొచ్చింది.

ఎంతోమందికి జీవనోపాధి

ఆరు దశాబ్దాలుగా ఇక్కడ పాత వాహనాలు, వాహనాల విడి భాగాలు అమ్మే వ్యాపారం జరుగుతోంది. ఈ మార్కెట్‌లో వాహనాలకు సంబంధించి లేని వస్తువు అంటూ ఏది ఉండదు. పాత టూ, త్రీ, ఫోర్ వీలర్‌కు సంబంధించిన పాత వస్తువులను విక్రయించే సుమారు వందకుపైగా దుకాణాలు ఇక్కడ ఉన్నాయి. హెడ్ రిపేర్, క్రాంక్ రిపేర్ చేసే 25 దుకాణాలు ఉన్నాయి. పాత టైర్లు అమ్మే 50కి పైగా దుకాణాలు ఉన్నాయి. ప్రత్యక్షంగా వెయ్యిమంది వరకూ దీనిపై ఆధారపడి జీవిస్తుంటే, పరోక్షంగా నగరంలోని సుమారు 3వేల నుంచి 4వేల మంది మెకానిక్‌లు కుటుంబాలతో బతుకుతున్నారు. గుంటూరు నగరమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మెకానిక్‌లు, వినియోగదారులు ఇక్కడకు వచ్చి సెకండ్‌హ్యాండ్ వస్తువులను కొంటారు.

వసతులు శూన్యం

నగరపాలక సంస్థ, ఎమ్మెల్యే నిధి, దుకాణదారుల ఆధ్వర్యంలో 1999వ సంవత్సరంలో లాల్‌బహదూర్ మార్కెట్‌లో 88 గదులతో నూతన కాంప్లెక్స్ ఏర్పాటైంది. అప్పటినుంచి నగరపాలక సంస్థకు అద్దె రూపంలో ఆదాయం సమకూరుతున్నా, మౌలిక వసతులు(మరుగుదొడ్లు, నీటి వసతి) కల్పించకపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. అద్దె చెల్లింపులు సక్రమంగా చెల్లిస్తున్నా వసతులు కల్పించట్లేదు. ఈ మార్కెట్‌లో ఒకరిద్దరు తప్ప అంతా మైనారిటీలే ఉన్నారు. వారసత్వంగా ఈ వృత్తినే కొనసాగిస్తున్నారు. వీరిలో కొందరు టూ, త్రీ వీలర్‌కు చెందిన పాత సామగ్రి విక్రయిస్తుంటే, మరికొందరు నాలుగు చక్రాల వాహనాల వ్యాపారం చేస్తున్నారు. వీరిలో అధికశాతంలో నిరక్షరాస్యులే. తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందడంలేదని వ్యాపారులు చెబుతున్నారు. మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

వేలంలో పాడుకుంటారు

ఆర్టీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లలో ద్విచక్ర వాహనాల ఆక్షన్ పెట్టినపుడు వ్యాపారులంతా కలిసి పాటపాడి దక్కించుకుంటారు. వాటిలో పనికొచ్చే వాహనాలను మార్కెట్‌లో అమ్ముతారు. కొన్నింటిలో పనికొచ్చే పార్టులు తీసి వాటిని సెకండ్ హ్యాండ్ వస్తువులుగా అమ్ముతారు. చేతక్, బాక్సర్, సుజుకి, యమహ, ఎన్‌ఫీల్డ్ బులెట్, రాజ్‌దూత్, కవాస్కి వంటి వాహనాలకు కూడా ఇక్కడ సెకండ్ హ్యాండ్ వస్తువులు దొరుకుతాయి.



మాయాబజార్‌లో కుప్పలుగా పోసిన పాత బైకులు, కార్లు



కష్టపడితేనే జీవనం



ఉదయం నుంచి సాయంత్రం వరకూ పాత వాహనాలను పగలగొట్టి విడిభాగాలను బయటికి తెస్తేనే మాకు జీవనోపాధి. దశాబ్దకాలంగా ఈ ప్రాంతంలో పనిచేసి జీవిస్తున్నా.

– షేక్ అలీమ్, కార్మికుడు

ఆదరణ ఉంది



50ఏళ్లుగా ఈ వ్యాపారం చేస్తున్నా. బేరింగ్‌ల కోసం ఇతర రాష్ట్రాల నుంచి మెకానిక్‌లు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. వాహనాల స్పేర్ పార్టులకు ఇప్పటికీ గిరాకీ ఉంది. అందుకే దీన్నే నమ్ముకుని జీవిస్తున్నాం. వసతులు కల్పిస్తే బాగుంటుంది.

– మిర్జా హిదాయితుల్లా, ఓల్డ్ బేరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు

వసతులు కల్పించండి



మార్కెట్‌లో వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. మరుగదొడ్లు, నీటి వసతి లేకపోవడంతో అసౌకర్యానికి గురవుతున్నాం. వెంటనే వసతులను కల్పించాలని కోరుతున్నా.

– రజాక్. వ్యాపారి



సబ్‌కా మాలిక్ ఏకో హై

పర్యావరణ హితమే సర్వమత సారమని నిరూపించారు ఆ ముస్లిం విద్యార్థులు. జీఈవీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో బుధవారం మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఈవీ ప్రాజెక్టు అధినేత వీరమాచనేని రంగప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. కెమికల్స్‌తో చేసిన వినాయక విగ్రహాలకు బదులుగా మట్టితో చేసిన వినాయక ప్రతిమలనే ఉపయోగించాలని, అందుకోసమే తాము యూత్ ఫర్ సేవ సంస్థ సహకారంతో ఈనెల 25 తేదీ వరకూ ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకూ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తామన్నారు. పటమట సూర్య విద్యానికేతన్‌లోని ముస్లిం విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అటుగా వెళ్లేవారికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు.

– మొగల్రాజపురం (విజయవాడ తూర్పు)

పదం పలికితే పరవశం, పాదం కదిలితే అద్భుతం. ప్రపంచవ్యాప్తంగా వేదికలెన్నో వరించి తరించిన పరవశాల అద్భుతం పేరే భాగవతుల సౌమ్య. భారతీయ కళలకు సుసంపన్నమైన చిరునామాగా, చిరకాలంగా వర్ధిల్లుతున్న ఈమె 'భాగవతుల' వంశంలో నాట్యానికి అంకితమైన మొట్టమొదటి అమ్మాయి. తండ్రి భాగవతుల వెంకటరామశర్మ దగ్గర తన ఐదో ఏటనే నాట్యాభ్యాసం ప్రారంభించింది. మహిషాసురమర్ధిని, శ్రీమద్భగవద్గీత, సరస్వతిపూజ వంటి విలక్షణ అంశాలను అక్కున చేర్చుకుంది. నర్తిస్తూ, బోధిస్తూ, తండ్రితో కలిసి నృత్య దర్శకత్వం వహిస్తూ, నాట్యశాస్త్రం అధ్యయనం చేస్తూ విజయవాడ ఖ్యాతిని ఖండాంతరం చేస్తున్నారు సౌమ్య. ఇటీవల విజయవాడలో ప్రదర్శన ఇచ్చేందుకు వచ్చిన ఆమె 'సాక్షి'తో కొద్దిసేపు మాట్లాడారు.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

రస రమ్యం

నాట్యం.. సౌమ్యం

Interview


మహిషాసుర మర్దనిగా సౌమ్య

సాక్షి : నాట్యం ఏ వయస్సులో ప్రారంభించారు?

సౌమ్య : నా ఐదో ఏటనే. తాతగారు భాగవతుల యజ్ఞనారాయణశర్మ, నాన్నగారు భాగవతుల వెంకటరామశర్మ నాట్యం చేయడం చూసి, నేను కూడా పాడుకుంటూ, అడుగులు వేసేదాన్నట. అది చూసి నాన్నగారు నాకు ఆ వయసులోనే నాట్యం నేర్పడం ప్రారంభించారట.

సాక్షి: కూచిపూడికి సంబంధించి ఏమైనా కోర్సులు చేశారా?

సౌమ్య : కూచిపూడిలో ఎంఏ, భరతనాట్యంలో పూణెలోని గంధర్వ మహావిద్యాలయ నుంచి ఎంఏ చేశాను. బీబీఎం పూర్తయ్యాక ఎంఏ ఇంగ్లిష్ చదువుకున్నాను. యూనివర్సిటీ ఆఫ్ గ్లోబల్ పీస్, పాండిచ్చేరి వారు 'గౌరవ డాక్టరేట్' ప్రదానం చేశారు. కూచిపూడిలో కొత్తదనంపై పీహెచ్‌డీ చేయాలని ఉంది.

సాక్షి : నాన్నగారితో కలిసి చేసిన నృత్య కల్పనలు ఏమైనా ఉన్నాయా?

సౌమ్య : కూచిపూడిలో యక్షగానాలు, జోగిని, సమైక్య భారతి, అమరావతి నృత్య రూపకాలకు నాన్నగారితో కలిసి పనిచేశాను.

సాక్షి : వివాహం కాగానే మహిళలు కుటుంబానికే అంకితమైపోతారు. మీరెలా సమర్థించుకుంటున్నారు?

సౌమ్య : తల్లిదండ్రులతో పాటు మావారు కూడా నన్ను ప్రోత్సహిస్తున్నారు. మాకు ఒక అబ్బాయి. ఒకటో తరగతి చదువుతున్నాడు. ఇంటికి, నాట్యానికి సమప్రాధాన్యత ఇస్తున్నాను.

సాక్షి : నేటితరం నాట్యం పట్ల అంకితభావం కోల్పోతున్నారు. అందుకు కారణం?

సౌమ్య : గతంలో ఉన్న అంకితభావం ఈరోజుల్లో లేదు. ప్రస్తుతం ఉన్న విద్యావిధానం కూడా ఇందుకు కొంత కారణం. తల్లిదండ్రులు కళలకు ద్వితీయ ప్రాధాన్యత ఇస్తున్నారు. గురువులకు గౌరవ మర్యాదలు ఇవ్వడం కూడా తగ్గిపోయింది. నాలుగైదు అంశాలకే ప్రదర్శనలు ఇవ్వాలనుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా నాట్యాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెడితే విద్యార్థులకు నాట్యంపై శ్రద్ధ కలిగే అవకాశం ఉండొచ్చు.

సాక్షి : మీ నాట్య ప్రయాణం గురించి..

సౌమ్య : ఇప్పటివరకు దేశవిదేశాల్లో నాలుగైదువేల ప్రదర్శనలిచ్చాను. 'కళామండపం'లో విజిటింగ్ టీచర్‌గా వెళ్తుంటాను. మైసూరు దసరా ఉత్సవాల్లో, తంజావూరు బృహదీశ్వరాలయం, దుబాయ్ షాపింగ్‌మాల్‌లో నాట్యం చేయడం ఒక మధురానుభూతి. అన్నిచోట్లా నాట్యం చేస్తూ వివరిస్తాను. సమైక్యాంధ్రప్రదేశ్ నిర్వహించిన కూచిపూడి యక్షగాన పోటీల్లో పాల్గొన్న మొత్తం 30 బృందాల్లో ప్రథమస్థానంలో నిలిచాం. ఢిల్లీ స్కూల్‌లో మూడురోజుల పాటు కూచిపూడి ప్రాధాన్యాన్ని వివరించాను. 'సరస్వతి' నృత్యరూపకం విజయవాడలో మొదటిసారి ప్రదర్శించాను.

సాక్షి : కూచిపూడిలో వింత పోకడలు కనిపిస్తున్నాయి? సంప్రదాయ నాట్యం అవుతుందా?

సౌమ్య : కూచిపూడితో ప్యూజన్, ఫీట్లు చేయకూడదు. డ్యాన్స్ డ్రస్ వేసుకుని.. సినిమా పాటలకు నర్తించడం, కేన్ రింగులు, కుండలు, మేకులు, గాజు పెంకులపై నాట్యం చేసి కరతాళ ధ్వనులు అందుకుంటూ అదే కూచిపూడి అంటుంటే బాధగా అనిపిస్తుంది. కూచిపూడి జతులను విలక్షణంగా ప్రదర్శించినా కొత్తదనమే అవుతుంది కదా. 'తరంగం' నర్తించేటప్పుడు తలపై చెంబు కూడా ఉండకూడదన్నారు డాక్టర్ వెంపటి చినసత్యం గారు. పళ్లెం మీద కేవలం ఒక్క నిమిషం మాత్రమే నాట్యం చేయాలన్నారు.



ఏయే అంశాలు ఇష్టపడతారు?

స్త్రీశక్తికి నిదర్శనమైన 'మహిషాసురమర్దని', 'ఇదిగో విశ్వమోహిని' లో మోహిని చాలా ఇష్టం. శ్రీమద్భగవద్గీత, రామాయణం, వివేకానంద, అన్నమయ్య ఎన్ని చేసినా నాకు 'కృష్ణుడు' అంటే విపరీతమైన భక్తి. శ్రీమద్భగవద్గీతలో కృష్ణ వేషధారణకు 'స్వర్ణసిద్ధేంద్రయోగి' ప్రప్రథమ పురస్కారం అందుకున్నాను.